సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI,

ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 14 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 287/ పేజీలు : 8 / వెల : రూ.5/-




అల్పపీడనం బలహీనపడిందోచ్..

# అనుమతి లేకుండా వారి ఫొటోలు వాడొద్దు..!

- కోచింగ్ సెంటర్లకు కేంద్రం మార్గదర్శకాలు
- వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే వెల్లడి
- కోచింగ్ సెంటర్లకు ప్రభుత్వం వ్యతిరేకం కాదు..
- ప్రకటనలనేవి వినియోగదారుల హక్కులను దెబ్బతీయకూడదు
- నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటికి ఇప్పటికే జరిమానాలు విధించాం
- ప్రస్తుతం కేంద్రం రూపొందించిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారికి వినియోగదారుల రక్షణ చట్టం కింద పెద్ద మొత్తంలో జరిమానా విధిస్తాం
- కోచింగ్ సెంటర్లు అందించే కోర్సులు, వాటి వ్యవధికి సంబంధించి తప్పుడు ప్రకటనలు చేయకూడదు
- కోర్సుల గురించి ముఖ్యమైన సమాచారాన్ని బహిర్గతం చేయాలి
- చట్టబద్ధంగా అనుమతి తీసుకున్న భవనాల్లో మాత్రమే కోచింగ్ సెంటర్లు
- అభ్యర్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, భద్రత కల్పించాలి

2 లో



**ఢిల్లీ:** వివిధ పోటీ పరీక్షలకు విద్యార్థులకు శిక్షణనిచ్చే కోచింగ్ సెంటర్లు తప్పుడు ప్రకటనలు చేయకూడదని కేంద్రం హెచ్చరించింది. కోచింగ్ కేంద్రాలు చేసే 100 శాతం జాబ్ గ్యారెంటీ, 100 శాతం సెలెక్షన్ వంటి తప్పుడు ప్రకటనలను నియంత్రించేందుకు కేంద్రం నూతన మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ విషయంలో కేంద్ర వినియోగదారుల భద్రత సంస్థకు అనేక ఫిర్యాదులు వస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. "తమ సక్సెస్ రేటు, సివిల్స్‌లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు తీసుకున్న కోర్సులు మొదలైన విషయాల గురించి కోచింగ్ సెంటర్లు ఉద్దేశపూర్వకంగా విద్యార్థుల నుంచి కొంత సమాచారాన్ని దాస్తుండడం మేము గమనించాము. అందువల్ల వాటి నిర్వాహకుల కోసం పలు మార్గదర్శకాలు రూపొందించాము" అని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే వెల్లడించారు. కోచింగ్ సెంటర్లకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, అయితే ప్రకటనలనేవి వినియోగదారుల హక్కులను దెబ్బతీయకూడదని ఆమె అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటికి ఇప్పటికే జరిమానాలు విధించామని తెలిపారు. ప్రస్తుతం కేంద్రం రూపొందించిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారికి వినియోగదారుల రక్షణ చట్టం కింద పెద్ద మొత్తంలో జరిమానా

## ఎంవీఏ గెలిచిందో.. కాంగ్రెస్‌కు..

# 'మహా' ఏటీఎం

### మహారాష్ట్రను కాంగ్రెస్ ఏటీఎంలా మార్చుకుంటుంది

- రాష్ట్రంలోని వనరులను ఉపయోగించుకొని, నిధులను విత్‌డ్రా చేసి ఢిల్లీకి తరలిస్తాం
- భాజపా సారథ్యంలోని మహాయుతి కూటమికి ఓటు వేసి గెలిపిస్తే..
- ప్రధాని మోదీ సహకారంతో మహారాష్ట్ర మరింతగా అభివృద్ధి చెందుతుంది
- ఝార్ఖండ్‌లో భాజపా ప్రభుత్వమే ఏర్పాటువుతుందని ధీమా వ్యక్తం
- కాంగ్రెస్ నకిలీ హామీలతో ప్రజలను తప్పుదోవపట్టించడమే ఇందుకు కారణం
- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా
- 'మీ కాళ్లపై మీరు నిల్చోవడం నేర్చుకోండి'.. అజిత్ పవార్ వర్గానికి సుప్రీం చురక

2 లో

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) గెలిస్తే.. మహారాష్ట్ర కాంగ్రెస్‌కు ఏటీఎంలా మారుతుందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు.



**జల్గావ్:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి గెలిస్తే.. మహారాష్ట్రను కాంగ్రెస్ ఏటీఎంలా మార్చుకుంటుందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. రాష్ట్రంలోని వనరులను ఉపయోగించుకొని, నిధులను విత్‌డ్రా చేసి ఢిల్లీకి తరలిస్తారని ఆరోపించారు. ఈ నెల 20న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ జల్గావ్ జిల్లాలోని చాలిస్‌గాన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. భాజపా సారథ్యంలోని మహాయుతి కూటమికి ఓటు వేసి గెలిపిస్తే.. ప్రధాని మోదీ సహకారంతో మహారాష్ట్ర మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు.

**'మీ కాళ్లపై మీరు నిల్చోవడం నేర్చుకోండి'.. అజిత్ పవార్ వర్గానికి సుప్రీం చురక**

ఝార్ఖండ్‌లో భాజపా ప్రభుత్వమే ఏర్పాటువుతుందని ధీమా వ్యక్తం చేసిన అమిత్ షా.. మహారాష్ట్రలోనూ 'మహాయుతి' గెలుపు ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నకిలీ హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించడమే ఇందుకు



### కేంద్రం నుంచి అనుమతులు రాగానే

# విశాఖ మెట్రో పనులు

### : మంత్రి నారాయణ

**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కలకత్తా మెట్రో రైల్ తరహాలో వందశాతం కేంద్రప్రభుత్వం భరించేలా రైల్వే శాఖకు అప్పగించేలా కేంద్రం ముందు ప్రతిపాదన ఉంచామని అన్నారు. రెండు దశల్లో నాలుగు కారిడార్లలో మెట్రో ఏర్పాటుకు...**

విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామని మంత్రి నారాయణ అసెంబ్లీలో ప్రకటించారు. దీంతో విశాఖ ప్రజల్లో మళ్లీ ఆశలు చిగిరించాయి. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్‌ను సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించిన పూర్తి ప్రణాళిక కేంద్ర ప్రభుత్వానికి పంపించామని, అక్కడి నుంచి అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో విశాఖ టీడీపీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, పీజీవీఆర్ నాయుడు, వెలగలపూడి రామకృష్ణ బాబు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ ప్రాజెక్టు విషయమై స్వయంగా కేంద్ర మంత్రిని

..2వ పేజీలో



### పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ

# వచ్చే ఏడాది భర్తీ చేస్తాం..

- రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం
- ఎలాంటి న్యాయ అడ్డంకులకు ఆస్కారం లేకుండా నోటిఫికేషన్ ఇస్తాం : విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ వచ్చే ఏడాది భర్తీ చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చెప్పారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ వచ్చే ఏడాది భర్తీ చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చెప్పారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ఎలాంటి న్యాయ అడ్డంకులకు ఆస్కారం లేకుండా నోటిఫికేషన్ ఇస్తామని స్పష్టం చేశారు.

## తప్పుడు ప్రచారం చేసిన వారిని...

# వదిలిపెట్టం!!

### వైకాపా నేతలు ఎలాంటి వ్యక్తులకు మద్దతిస్తున్నారో ఆలోచించుకోవాలి

### కొందరి పోస్టులు చూస్తే దారుణంగా ఉన్నాయి

- జడ్జిలు, వారి కుటుంబ సభ్యులను కూడా నోటికి వచ్చినట్టు మాట్లాడారు
- వాళ్లు పెట్టిన పోస్టులపై కోర్టు కూడా మొట్టికాయలు వేసింది..
- తిరుపతి జిల్లాలో జరిగిన ఘటనపై తప్పుడు ప్రచారం చేశారు
- మహిళలను ఏదైనా అంటే రాయలసీమ వాసులు ఊరుకోరు
- సొంత తల్లిని, చెల్లిని తిట్టినవారిని జగన్ ఏంచేయలేకపోయారు
- మీ తల్లిని, చెల్లిని తిట్టిన వారిని మేం అరెస్టులు చేస్తున్నాం
- హెూం మంత్రి అనిత స్పష్టం

2 లో

**అమరావతి:** సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెూం మంత్రి అనిత స్పష్టం చేశారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. వైకాపా నేతలు ఎలాంటి వ్యక్తులకు మద్దతిస్తున్నారో ఆలోచించుకోవాలన్నారు. "కొందరి పోస్టులు చూస్తే దారుణంగా ఉన్నాయి. జడ్జిలు, వారి కుటుంబ సభ్యులను కూడా నోటికి వచ్చినట్టు మాట్లాడారు. వాళ్లు పెట్టిన పోస్టులపై కోర్టు కూడా మొట్టికాయలు వేసింది. తిరుపతి జిల్లాలో జరిగిన ఘటనపై తప్పుడు ప్రచారం చేశారు. ఆ తర్వాత పోస్టులు డిలీట్ చేశారు. అయినా, వారిని వదిలిపెట్టం..



# అల్పపీడనం బలహీనపడిందోచ్..

## కానీ ఈ జిల్లాల్లో మాత్రం వానలు దంచుడే

**నైరుతి ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం బలహీనపడిందని వాతావరణ శాఖ వెల్లడించింది. నవంబర్ 14న కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.**



నైరుతి & ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృ తమైన అల్పపీడనం బలహీనపడిందని, అయినప్పటికీ గురువారం కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, ఈనెల 15, 16 తేదీల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు.

**నవంబర్ 14 గురువారం :** కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, శ్రీ సత్యసాయి, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అల్లూరి సీతారామరాజు, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, పల్నాడు, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్, అన్నమయ్య మరియు చిత్తూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షాల నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు పంట పొలాల్లో నిలిచిన అదనపు నీటిని బయటకు పోయేలా ఏర్పాట్లు చేసుకోవాలి. పండించిన ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలలో ఉంచాలని, ఉద్యానవన పంట మొక్కలు/ చెట్లు పడి పోకుండా సపోర్టు అందించాలని కోరారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

### ఎంవీఏ గెలిచిందో..

# కాంగ్రెస్‌కు 'మహా' ఏటీఎం

**(మొదటిపేజి తరువాయి)** కారణమన్నారు. కాంగ్రెస్ అగ్రననేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగ ప్రతి అసలైంది కాదని.. అది నకిలీదన్నారు. కొందరు పాత్రికేయులు దాన్ని చూడగా.. అందులో ఖాళీ పేజీలే ఉన్నాయన్నారు. నకిలీ ప్రతిని చూపించి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయడం ద్వారా బాబా సాహెబ్ అంబేద్కర్‌ను అవమానించారని ధ్వజమెత్తారు. గత యూపీఏ పాలనలో ఓటు బ్యాంకు రాజకీయాలతో దేశంలో నక్సలిజం, ఉగ్రవాదం సమస్యలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ రాజకీయమంతా మోసంతోనే నడుస్తుందని.. మహారాష్ట్రలో 'మహాయుతి' ప్రభుత్వం వచ్చాక పెట్టుబడులు తగ్గిపోయాయని ప్రచారం చేస్తున్నారన్నారు. కానీ, ఏక్‌నాథ్ శిందే సారథ్యంలో 'మహాయుతి' పాలనలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో మహారాష్ట్ర నంబర్ వన్‌గా నిలిచిందని తెలిపారు. శరద్ పవార్‌ను టార్గెట్ చేస్తూ.. ఆయన సీఎంగా, కేంద్రమంత్రిగా ఎన్నో సంవత్సరాలుగా పనిచేసినా మరాఠా భాషకు ప్రాచీన హోదా కల్పించేందుకు కృషిచేయలేదని విమర్శించారు.

# తప్పుడు ప్రచారం చేసిన వారిని వదిలిపెట్టం

**(మొదటిపేజి తరువాయి)**కేసులు నమోదు చేస్తాం. మహిళలను ఏదైనా అంటే రాయలసీమ వాసులు ఊరుకోరు. సొంత తల్లిని, చెల్లిని తిట్టినవారిని జగన్ ఏంచేయలేకపోయారు. మీ తల్లిని, చెల్లిని తిట్టిన వారిని మేం అరెస్టులు చేస్తున్నాం" అని హోం మంత్రి తెలిపారు.

# అనుమతి లేకుండా వారి ఫొటోలు వాడొద్దు..

**(మొదటిపేజి తరువాయి)** విధిస్తామని అధికారులు పేర్కొన్నారు. కోచింగ్ సెంటర్లు అందించే కోర్సులు, వాటి వ్యవధికి సంబంధించి తప్పుడు ప్రకటనలు చేయకూడదు. అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైన తర్వాత వారి రాతపూర్వక అనుమతి లేకుండా కోచింగ్ సెంటర్‌లు అభ్యర్థుల పేర్లు, ఫొటోలు ఉపయోగించకూడదు. కోర్సుల గురించి ముఖ్యమైన సమాచారాన్ని బహిర్గతం చేయాలి. చాలా మంది యూపీఎస్సీ అభ్యర్థులు సొంతంగా చదువుకొని ప్రిలిమ్స్, మెయిన్స్ క్లియర్ చేసి, కేవలం ఇంటర్వ్యూలకు మాత్రమే కోచింగ్ తీసుకుంటారు. అటువంటి విషయాలను కోచింగ్ సెంటర్లు బహిరంగంగా తెలియజేయాలి. ఉద్యోగాలకు ఎన్నికైన అభ్యర్థులు తమ వద్ద ఏ కోర్సులో శిక్షణ తీసుకున్నారో తెలియజేయాలి. చట్టబద్ధంగా అనుమతి తీసుకున్న భవనాల్లో మాత్రమే కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. అభ్యర్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, భద్రత కల్పించాలి.

### కేంద్రం నుంచి అనుమతులు రాగానే

# విశాఖ మెట్రో పనులు: మంత్రి నారాయణ



**(మొదటిపేజి తరువాయి)** కలిశామని, సీఎం చంద్రబాబు కూడా ప్రధాని మోడీ కి లేఖ రాశారని తెలిపారు. విశాఖలో మొత్తం 76.90 కిలోమీటర్ల మేర మెట్రో నిర్మాణం చేపడతామని, రెండు ఫేజ్‌లలో 4 కారిడార్లలో నిర్మిస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

### ఏకంగా 6 సర్కారు కొలువులు దక్కించుకున్న

# ఆదిలాబాద్ తండా యువతి..

స్ఫూర్తిదాయక గాథ

**ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పలు పోటీ పరీక్షల్లో ఆదిలాబాద్ తండాకు చెందిన ఓ యువతి ఏకంగా 5 ప్రభుత్వ ఉద్యోగాలు సొంతం చేసుకుంది. ఎలాంటి సౌకర్యాలులేని మారు మూల గ్రామంలో ఆమెతోపాటు దాదాపు 90 మంది యువత ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తుంది..**

**ఆదిలాబాద్, నవంబర్ 13:** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుక బడిన ప్రాంతాల్లో ఆదిలాబాద్ ఒకటి. ఈ జిల్లాలో చాలా ప్రాంతాలకు ఇప్పటికీ రవాణా సౌకర్యం లేదు. సరైన



వైద్య, నీటి, రోడ్డు సదుపాయాలు లేవు. ఇక చదువు విషయానికొస్తే సరేసరి. ఇక్కడి చాలా గ్రామాల్లో బడులే లేవు. ఒకవేళ ఉన్నా ఒకటి నుంచి ఐదో తరగతి వరకు మాత్రమే ఉన్నాయి. ఇలా అరకొర సదుపాయాలున్న ఈ జిల్లాల్లో ఒకప్పుడు ప్రభుత్వ ఉద్యోగమంటేనే అందని ద్రాక్షలా ఉండేది. కానీ ఇటీవల కాలంలో ఈ జిల్లాల్లో పలువురు సర్కార్ కొలువులు సొంతం చేసుకుంటున్నారు. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని చిన్న బుగ్గారం చిన్న పల్లె నుంచి కూడా పలువురు యువతీ యువకులు ఈ ఏడాది సర్కార్ కొలువులు సొంతం చేసుకున్నారు. గతంలో ఈ గ్రామానికి చెందిన ప్రతాప్‌సింగ్, శ్రావణ్‌కుమార్ అప్పటి జిల్లా సెలెక్షన్ కమిటీ ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపిక కావటం ఆ పల్లెని ఓ మలుపుతిప్పింది. వారిని ప్రేరణగా తీసుకున్న తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించాలని పట్టుబట్టారు. ప్రస్తుతం ఈ గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందినవారి సంఖ్య అక్షరాలా 82 మందికి చేరింది. వీరంతా రెవెన్యూ, పోలీసు, విద్య, వైద్యం వంటి వివిధ శాఖల్లో ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది జరిగిన పలు ప్రభుత్వ నియామకాల్లో ఆదిలాబాద్ జిల్లా తండాకు చెందిన ఓ యువతి ఏకంగా ఆరు ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించింది. గురుకుల డీఎల్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకర్‌గా నిలిచిందా యువతి. చిన్నబుగ్గారానికి చెందిన నిఖితకు చిన్నప్పటి నుంచి టీచింగ్ అంటే మహా ఇష్టం. ఎప్పటికైనా యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కావాలనేది ఆమె లక్ష్యం. దీంతో ప్రయత్నాలు ప్రారంభించింది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఏడాది వ్యవధిలోనే ఏకంగా 5 ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైంది. గతేడాది 2023 సెప్టెంబర్ నుంచి 2024 ఆగస్టు వరకు జరిగిన పలు ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమై.. పరీక్షలు రాసింది. రోజుకి 7 నుంచి 10 గంటల వరకు ష్టపడి చదివి అనుకున్నది సాధించింది. మొదట సోషల్ వెల్ఫేర్‌లో పీజీటీగా, ఆ తర్వాత టీజీటీ అనంతరం.. జేఎల్, డీఎల్, గ్రూప్ 4 పోస్టులకు వరుసగా ఎంపికైంది. తాజాగా టీఎస్పీఎస్సీ నిర్వహించిన జేఎల్ పరీక్షలోనూ సత్తా చాటింది. చిత్తశుద్ధితో ప్రయత్నిస్తే పేదరికం అడ్డు కాదని నిఖిత నిరూపించింది. మేఘాలయ రాష్ట్రంలో వ్యవసాయ శాస్త్రవేత్తగా పనిచేసే ఇందల్‌కుమార్, హైదరాబాద్‌లోని నేషనల్ జియోగ్రాఫికల్ రీసెర్చ్ సెంటర్‌లో పనిచేసే భూగర్భ నిపుణులు డాక్టర్ లోహిత్‌కుమార్, ఆదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ జైసింగ్ కూడా ఆదిలాబాద్ జిల్లాకు చెందిన వారే. ఏడాది కిందట ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లలో పరీక్ష రాసి ఇటీవల 6 ప్రభుత్వ ఉద్యోగాలను సాధించిన నిఖిత ఈ గ్రామానికి చెందిన యువతే. ఇక్కడ ఎంబీబీఎస్ విద్యనభ్యసిస్తున్నవారు, పీహెచ్‌డీ చేస్తున్న విద్యార్థులు కూడా ఉన్నారు.

### 44,228 తపాలా జీడీఎస్ పోస్టుల

# ఫలితాలు విడుదల..

భారీగా తగ్గిన కటాఫ్ మార్కులు

**తెలుగు రాష్ట్రాల్లో తపాలా విభాగంలో పోస్టులకు దరఖాస్తు చేసుకుని ఫలితాల కోసం ఎదురు చూస్తున్నవారికి శుభవార్త. తాజాగా ఫలితాలు విడుదలయ్యాయి. ఇందులో కటాఫ్ మార్కులు భారీగా తగ్గాయి. ఫలితాలను ఈ కింది డైరెక్ట్ లింక్ ద్వారా నేరుగా చెక్ చేసుకోవచ్చు..**

**హైదరాబాద్, నవంబర్ 13:** దేశవ్యాప్తంగా ఉన్న పలు పోస్టల్ సర్కిళ్లలోని బ్రాంచ్ పోస్ట్ ఆఫీసుల్లో గ్రామీణ డాక్ సేవక్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారికి తపాలా శాఖ




నాలుగో విడత ఫలితాలు వెల్లడించింది. వివిధ బ్రాంచ్ పోస్ట్ ఆఫీసుల్లో మొత్తం 44,228 గ్రామీణ డాక్ సేవక్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. మొత్తం పోస్టుల్లో ఆంధ్రప్రదేశ్ 1,355 పోస్టులు ఉండగా, తెలంగాణలో 981 చొప్పున పోస్టులను భర్తీ చేస్తున్నారు. ఈ రెండు రాష్ట్రాల అభ్యర్థులు ఈ కింది లింక్ ద్వారా నేరుగా ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారిని మెరిట్ ఆధారంగా షార్ట్ లిస్ట్ చేసి, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల నాలుగో జాబితాను విడుదల చేశారు. ఇక ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈసారి భారీగా భారీగా కటాఫ్ తగ్గింది. కటాఫ్ పరిశీలిస్తే ఏపీలో 83.1667 మార్కులు, తెలంగాణలో 91.8333 మార్కులు పొందినవారిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్, అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్‌గా సేవలు అందించాల్సి ఉంటుంది. నాలుగో విడత ఫలితాల్లో పేర్లున్న వారంతా నవంబర్ 27వ తేదీ లోగా ధ్రువపత్రాల పరిశీలనకు హాజరుకావాల్సి ఉంటుంది. కంప్యూటర్ జనరేటెడ్ పద్ధతిలో మార్కుల ప్రాధాన్యం రూల్ ఆఫ్ రిజర్వేషన్ అనుసరించి చేపట్టారు. ఈ ప్రక్రియలో షార్ట్‌లిస్ట్ అయిన అభ్యర్థులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో వెరిఫికేషన్‌కు హాజరుకావల్సి ఉంటుంది. పదో తరగతి అర్హత ఆధారంగా ఈ పోస్టులకు ఎంపిక చేస్తున్నారు.

**నవంబర్ 26 నుంచి కాకతీయ వర్సిటీ డిగ్రీ పరీక్షలు ప్రారంభం**


తెలంగాణలోని కాకతీయ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలు నవంబరు 26 నుంచి ప్రారంభం కానున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ ఎస్. నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి ఎం తిరుమలదేవి ఓ ప్రకటనలో తెలిపారు. వర్సిటీ ఎబ్‌సైట్‌లో పరీక్షల టైంటేబుల్ విడుదల చేశామని, పూర్తి వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ చూడవచ్చని సూచించారు.

# తిరుమల శ్రీవారి సేవలో వరుణ్ తేజ్ మట్కా టీమ్'..

సినిమా రిలీజ్‌కు ముందు స్వామివారి దర్శనం..

**మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం మట్కా. పలాస సినిమాతో అందరి ప్రశంసలు అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాను తెరకెక్కించారు. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా గురువారం (నవంబర్ 14న) పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.**

గని, గాంఢీవ ధారి అర్జున, ఆపరేషన్ వాలంటైన్.. ఇలా బ్యాక్ టు బ్యాక్ ఫ్లాపులతో ఢీలా పడిపోయాడు మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్. అందుకే ఇప్పుడు మట్కా అంటూ పక్కా



కమర్షియల్ యాక్షన్ ఎంటర్ టైనర్ తో మన ముందుకు వస్తున్నాడీ మెగా హీరో. కరుణ కుమార్ తెరకెక్కించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటించారు. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న సినిమా గురువారం ( నవంబర్ 14)న గ్రాండ్ గా విడుదల కానుంది. ప్రమోషన్లలో భాగంగా ఇటీవలే విశాఖ పట్నంలో గ్రాండ్ గా ప్రి రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. తాజాగా హీరో వరుణ్ తేజ్ తో పాటు మట్కా టీమ్ సభ్యులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సినిమా విడుదలకు ఒక రోజు ముందు టీమ్ అంతా కలిసి శ్రీవారికి మొక్కులు చెల్లించుకున్నారు. మట్కా మూవీ సూపర్ హిట్ కావాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాధికారులు వీరికి సాదర స్వాగతం పలికారు. అనంతరం దర్శనం చేయించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు వీరికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా మట్కా మూవీ ప్రమోషన్లలో భాగంగా తిరుపతిలో బుధవారం (నవంబర్ 13) మరో ఈవెంట్ జరగనుంది. ఎన్‌విఆర్ సినిమాస్‌లో జరిగే ఈవెంట్‌కు వరుణ్ తేజ్ తో పాటు చిత్ర బృందమంతా హాజరుకానున్నారు. ఇక సినిమా విషయానికి వస్తే.. మట్కా జూదాన్ని ముంబైలో ప్రారంభించిన రతన్ ఖాత్రి జీవితం ఆధారంగా మట్కా సినిమాను తెరకెక్కించారు. బర్మా నుంచి శరణార్థిగా వచ్చిన వాసు.. వైజాగ్ ను ఎలా ఏలాడన్నదే ఈ సినిమా కథ. ఈ సినిమాలో సలోని, సత్యం రాజేష్, రవి శంకర్, కిషోర్, నవీన్ చంద్ర, అజయ్ ఘోష్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. జీవీ ప్రకాశ్ కుమార్ స్వరాలు సమకూర్చారు.

# అధికారులపై దాడి, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం..

ఒక్కసారి కేసు నమోదైతే జీవితం అంధకారమే

నిరసనలు, ఆందోళనలు శాంతియుతంగా సాగితే ఎలాంటి సమస్య లేదు. కానీ ఏ మాత్రం హద్దులు మీరినా.. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన, అధికారులపై చేయి



చేసుకున్నా.. భవిష్యత్తు అంధకారమయ్యే అవకాశం ఉంది. వికారాబాద్ జిల్లా దుద్యాల్ మండలం లగచర్ల గ్రామంలో అధికారులపై దాడి ఘటన రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా పెను సంచలనంగా మారింది. ఏకంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై చేయి చేసుకోవడం, ఇతర అధికారులపై కర్రలు, రాళ్లతో దాడులు చేయడం తీవ్ర దూమారం రేపుతోంది. ఈ నేపథ్యంలో అందోళనలు, ధర్నాల్లో హద్దుమీరి ప్రవర్తించినా.. అధికారుల విధులకు ఆటంకం కలిగించడం, వారిపై భౌతిక దాడులకు పాల్పడితే ఎదురయ్యే పరిణామాలు చాలా కఠినంగా ఉంటాయి. క్షణికావేశంలో ఏ చిన్న తప్పు చేసినా.. ఆ తదుపరి నమోదయ్యే కేసులు, పెట్టె సెక్షన్లు జీవితాంతం కుమిలిపోయేలా చేస్తాయి. ఒక రకంగా చెప్పాలంటే స్వయంగా జీవితంలో అంధకారం నింపుకున్నట్లే..

# ఇవన్నీ బిగినర్స్ మిస్టేక్స్..

## కాస్త చూసుకోవాలి కదా దొంగ గారూ !

**ఆరితేరిన గజదొంగల్ని కూడా ఇప్పుడు టెక్నాలజీ సాయంతో ఈజీగా పట్టేస్తున్నారు పోలీసులు. చిన్న క్లూ దొరికితే చాలు.. ఆ క్రైమ్ గుట్టు తేలుస్తున్నారు. ఈ కానీ ఇతగాడు బ్యాంకుకు కన్నం పెట్టేందుకు ముసుగుతో వచ్చి తనను ఎవరూ గుర్తుపట్టరు అని భావించాడు.. కట్ చేస్తే...**

పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం ఏలూరుపాడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చోరీకి ప్రయత్నించాడు ఒక దొంగ. కిటికీ ఊసాలు కట్ చేసి లోపలి వెళ్ళాడు. విలువైనవి దొరకకపోవటంతో పాటు లాకర్స్ ఓపెన్ కాకపోవటంతో వచ్చిన దారినే వెనుతిరిగాడు. బ్యాంకులో ఏమి పోకపోయినా మేనేజర్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడిని చాలా వేగంగా పట్టేశారు. గత నెల 25 వ తేదీన కాళ్ల మండలం సీసలిలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చోరి యత్నం జరగగా తాజాగా పోలీసులు కేసులో నిందితుడైన పిప్పళ్ళ రాజేష్‌ను అరెస్ట్ చేశారు. బ్యాంక్ పని మీద వచ్చిన్నట్టు రెండు పేపర్లు తీసుకుని ఒక కిటికీ దగ్గర నిందితుడు కొంత సేపు గడిపాడు. అదే రోజు రాత్రి అదే కిటికీ ఊసలను ఎలక్ట్రికల్ కట్టర్‌తో కోసి బ్యాంక్



లోపలికి వెళ్ళాడు. లోపల డబ్బు ఉన్న లాకర్‌ను తెరిచేందుకు ప్రయత్నించాడు. అది ఓపెన్ కాకపోవడంతో వెనుదిరిగాడు. మరుసటి రోజు బ్యాంక్ మేనేజర్ ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు సి సి ఫుటేజ్‌ను పరిశీలించారు. ముందు రోజు సిసి ఫుటేజ్‌లో కిటికీ వద్ద ఉన్న వ్యక్తిని గుర్తించారు. దొంగతనానికి వచ్చిన వ్యక్తి ముసుగు వేసుకుని ఉండటంతో అతడిని గుర్తించటం కష్టం అనుకున్నారు. కాని ముందు రోజు ఒక వ్యక్తి కిటికీ వద్ద నిలుచుని ఉండటం అతడి చెప్పులు, చోరికి వచ్చిన వ్యక్తి చెప్పులు ఒకేలా ఉండటాన్ని గమనించి ఇద్దరూ ఒక్కరనే విషయాన్ని నిర్ధారించుకున్నారు. ఇక రెక్కి కోసం వచ్చిన అతడి స్కూటీ ఆధారంగా నిందితుడు పాత నేరస్తుడు పిప్పళ్ళ రాజేష్ ఈ ఘటనకు పాల్పడినట్లు నిర్ధారించారు. రాజేష్ గతంలో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడినట్లు పోలీసులు చెబుతున్నారు. భీమవరం వైపు వెళ్తున్న రాజేష్‌ను పోలీసులు కాపు కాసి పట్టుకున్నారు. అతను వద్ద నుండి 20వేల నగదు, ఎలక్ట్రికల్ కట్టర్, హొండా యాక్టివా స్కూటర్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రిమాండ్‌కు పంపారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళన సభను

# జయప్రదం చేయండి

**ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల గాదిలింగ**

**రాయలసీమ కోఆర్డినేటర్ నవంబర్ 13 సూర్య న్యూస్** ఈనెల 18 వ తారీఖున కర్నూలు నగరంలో కోల్స్ కాలేజ్ గ్రౌండ్ మైదానంలో జరుగు మాదిగల ఆత్మీయ సమ్మేళన సభను



జయప్రదం చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల గాది లింగ మాదిగ పేర్కొన్నారు. బుధవారం ఆలూరు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మాదిగ నాయకులతో కలిసి ఆత్మీయ సమ్మేళన సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల గాదిలింగ మాదిగ మాట్లాడుతూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఈనెల 18న సోమవారం రోజులో జరుగు ఉమ్మడి జిల్లాల ఆత్మీయ మాదిగల సమ్మేళన సదస్సుకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడిజిల్లాలోని మాదిగ సోదరులంతా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల సుప్రీంకోర్టు న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా స్పందించడంతో మాదిగలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక కృతజ్ఞతలు కూడా తెలియజేస్తున్నట్లు తెలిపారు. మాదిగలు మాదిగ సోదరులు మాదిగ ఉద్యోగులు తదితరులు హాజరై జయప్రదం చేయాలని, అలాగే ప్రభుత్వం నిర్వహించే డీఎస్సీ ఉద్యోగులు నిలుపుదల చేసి మాదిగలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించి న్యాయం చేయాలని కూడా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యకజాతీయ మందకృష్ణ మాదిగ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కోరినట్లు కూడా తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయమై మాదిగలంతా ఏకతాటిగా ఐకమత్యంతో ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ఏబిసిడి వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలకైనా వెనుకాడమన్నారు. ఏబిసిడి వర్గీకరణ సాధించడమే ఎమ్మార్పీఎస్ యొక్క అంతిమ లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చిప్పగిరి మండలం అధ్యక్షుడు జివిస్ నెట్టికంటయ్య మాదిగ, తదితర మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పంటల ఇన్సూరెన్స్ చేసుకోవాలి

**మండల వ్యవసాయం అధికారి శివ శంకర్**

**హలహర్వి నవంబర్ 13 సూర్య న్యూస్:** పంటల ఇన్సూరెన్స్ చేసుకోవాలని మండలం వ్యవసాయం అధికారి శివ శంకర అన్నారు.బుధవారం గూళ్యం గ్రామంలో పొలం





పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయం అధికారి శివ శంకర మాట్లాడుతూ రబి సీజన్లో పంటలు వేసిన ప్రతి రైతు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని రైతులకు వ్యవసాయ సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ రబీ సీజన్లలో రైతులు జొన్న పంటకు ఎకరాకు 297/-,శనగ పంటకు ఎకరాకు 420/- పంటలు వేసిన ప్రతి రైతు కూడా ఇన్సూరెన్స్ చేయించుకోవాలి అన్నారు. ఈనెల 15వ తేదీ నుంచి ఇన్సూరెన్స్ ఆప్షను వస్తుంది. కాబట్టి రైతులందరూ కచ్చితంగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. రైతులకు అతివృష్టి అనావృష్టి వర్షాలు అధికమైన కానీ లేదంటే వర్షాలు లేకపోయినా కానీ పంటలు దిగుబడి ఆధారంగా గ్రామాల యూనిట్ ఆధారంగా ఇన్సూరెన్స్ వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీకాంత్, విఏఏలు గురుస్వామి,రాజేష్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెడన నియోజకవర్గం నుండి...

# ఇద్దరు మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్లు

**పెడన నవంబర్ 13 సూర్య న్యూస్:** మత్స్యకారు కార్పొరేషన్ లో పె డన నియోజకవర్గం నుంచి డైరెక్టర్లుగా ఇద్దరుకు చోటు దక్కింది. మాట్లం నుంచి సీనియర్ టిడిపి నాయకుడు



మాజీ జడ్పిటిసి మండల పార్టీ అధ్యక్షుడు ఒడుగు తులసిరావుకు, గరిసపూడి గ్రామం నుండి జనసేన పార్టీ తరపున తిరుమల శెట్టి చంద్రమౌళి కి చోటు దక్కింది. ఇది ఇరువురు కృత్తివెన్ను మండలానికి చెందిన వారి కావడంతో బంటుమిల్లి పెడన మండలాల్లోనే మత్స్కార్లు పొద్దు నిరాశకు గురయ్యారు. ఎప్పటినుండో పార్టీలో పని చేస్తున్న ఏ పదవులు దక్కకపోవడంతో కొంతమంది ఆసవాలు పెదవి వివరిస్తున్నారు. ఇరువురికి అభినందనలు తెలియజేస్తున్నారు. తులసిరావుకు కృత్తివెన్నులోని పార్టీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. తిరుమల శెట్టి చంద్రమౌళి బందరు పార్లమెంట్ సభ్యులు పలమనేని బాలసౌరి కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు

# రెండవ రోజు నిరసన

**హిందూపురం నవంబర్ 13 సూర్య న్యూస్** స్థానిక సి పి ఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘము జిల్లా అధ్యక్షుడు పిరంగి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన పురం



తహసీల్దార్ కార్యలయం ముందు బుధువారం రెండవ రోజు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘము అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ హిందూపురం మండలం కొల్ల కుంట దగ్గర శనివారం అర్ధరాత్రి మూడు గంటల సమయంలో పేదలు వేసుకున్న గుడిసెలకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా మహిళపై దౌర్జనం చేస్తూ నేలమట్టం చేయడం జరిగింది. ఇండ్లు కూల్చడంలో భాగంగా దాదాపు అక్కడే నివాసం ఉంటున్న వంద కుటుంబాలు బాడుగ ఇండ్లు ఖాళీ చేసి అక్కడే ఉండినారు. మేమంతా ఎక్కడికి వెళ్లాలి అని పురం ఎమ్మార్వో ను నిలదీస్తు కూల్చిన చోటే మాకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అది ప్రభుత్వ స్థలం కాబట్టి పేదలకు ఇవ్వాల్సిన బాధ్యత మీపై ఉన్నది ఇప్పటికి మేము ఎనిమిది నెలల నుండి ఆఫీసు చుట్టూ తిరుగుతూ ఆఖరి క్షణంలో ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకోవడం జరిగింది. ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించి మాకు వెంటనే ఇన్ని స్థలాలు ఇవ్వాలి లేని పక్షంలో ఎక్కడ వరకు అయినా పోరాటం చేస్తామని చెప్పి హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎస్ ఫ్ ఐ జిల్లా ఉపాదాక్షుడు బాబావాలి, రాజప్ప,రామకృష్ణ, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు జ్యోతమ్మ,లక్ష్మీదేవి, అమ్మ సరస్వతి, నర్సింతాజ్, ఆయేషా, తహదారులు పాల్గొన్నారు.

# గుత్తి కోటను అభివృద్ధి చేస్తూ కోటపైకి రహదారి వెయ్యాలి

**తాగునీరు పార్కులు హెూటళ్లు నిర్మించాలి...అధికారపార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకొని గుత్తి కోటను అభివృద్ధి చెయ్యాలి**

**గుంతకల్లు/గుత్తి నవంబర్ 13 సూర్య న్యూస్ :** పట్టణంలోని కోట వద్ద గుత్తి కోటసంరక్షణ సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తి కోటసంరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి వై. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రెండువేల సంవత్సరాల చరిత్ర కలిగి పద్దెనిమిది కిలోమీటర్ల కోటగోడ కలిగివున్న అతిపురాతనమైన కోట గొడ రానివాసాలు, ఏనుగు గుర్రపు సాలలు, కారాగారాలు, గుళ్ళు రంగమంటపాలు, దాన్యగారాలు వంటి అనేక కట్టడాలు 101 బావులు ఉన్నా యి, కోటపైన ఉన్నాయి కనుక ప్రభుత్వం చొరవచూపి అభివృద్ధి కి నిధులు కేటాయించాలి అని అన్నారు. కోటవద్ద హరిత హెూటల్ కోటపైకి రహదారి నిర్మిస్తే పర్యాటకులు రావడానికి




ఉపయోగకరంగా ఉంటుంది .అలానే కనీస అవసరాలు అయిన నీళ్లు లైట్లు రహదారులు కోటవద్ద నిర్మిం చాలన్నారు. రాయలసీమ టూరిజాన్ని ప్రభుత్వం ప్రోత్సాహకం అందించాలన్నారు. గుత్తి కోట అభివృద్ధి గురించి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని హామీలు ఇచ్చిన ప్రకారం కోటపైకి రోప్వే వెయ్యాలన్నారు. పడిపోయిన పురాతన కట్టడాలను పునర్నిర్మాణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి గౌరవ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, సలహా దారుడు గురుశంకర్, ఉపాధ్యక్షుడు కాశీరావు, యువజన కార్యదర్శి కోటేశ్వరరావు, లాయర్ ఓబులేసు, అధ్యాపకుడు నాగేంద్ర, హుస్సేన్ పీరా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి , టిడిపి రాష్ట్ర అధ్యక్షులు ని మర్యాదపూర్వక కలిసిన

# నూతన జిసిసి చైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్

**పాడేరు నవంబర్ 13సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నియమించబడిన గిరిజన కోఆపరేటివ్ ఆపరేషన్ చైర్మన్ నియమితులైన కిడారి శ్రావణ్ కుమార్ బుధవారం





విజయవాడ లో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ శాఖ మాత్యులు గుమ్మడి . సంధ్యారాణి, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్ల. శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొక్కే , ఇచ్చి దుస్సలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... తనకు అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని, జీసీసీ ని ప్రగతి పథంలో నడిపిస్తానని, గిరిజనులకు మరింత అండగా ఉంటానని, గిరిజనులకు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తానని జీసీసీ ఉత్పతులు అన్ని వర్గాలకు చేరువ చేయడానికి నా వంతు కృషి చేస్తానని, రాష్ట్రంలో 26 జిల్లాలకు జీసీసీ ముడి సరుకులు ఉత్పత్తి చేయడానికి ,జీసీసీ అభివృద్ధి బాటలో నడిపించడానికి నా వంతు కృషి చేస్తానానీ స్పష్టం చేశారు.

# పాత పాడేరు సచివాలయం లో వృథాగా పోతున్న తాగు నీరు

**బోరు ఒకరిది వాడకం మరొకరిది**






**పాడేరు నవంబర్ 13 సూర్య న్యూస్:** తాగు నీరు సమస్య ఉన్నపటికీ పరిష్కరించే నాదుడ్లు లేరుగని తాగునీరు వృథాగా చేయడానికి మాత్రం ముందుండే వారు లేకపోలేదు... ఇందుకు ఉదాహరణ పాత పాడేరు సచివాలయనికి చెందిన బోరు ను అప్పన%శీ%గా గుట్టుచప్పుడు కాకుండా జిల్లా పరిషత్ అతిథి గృహంలో పలు నిర్మాణ పనులకు ఉపయోగిస్తున్నారు. గంటల తరబడి మోటార్ వెయ్యడం, పైపు కన్నం అవ్వడం వల్ల నీరంత వృథాగా పోతున్న పట్టించు కొన్న నాదుడు లేకపోయే సొమ్మొకరిది సోకోకరిది అన్న చందంగాఉంది ..సచివాలయానికి కరంట్ బిల్లు మోగే... జిల్లా పరిషత్ అతిథి గృహంలో పలు నిర్మాణ పనులకు ఉపయోగిస్తున్నా కాంట్రాక్ట్ కి నీటి వినియోగానికి సంబంధించి న బిల్లు మిగిలి పాయె ఎలా సొమ్ము చేసుకుంటున్నావైనం... లేక ఇద్దరు కుమ్మకైపోయారేమో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

## ఎమ్మిగనూరు టౌన్ సిఐగా వి.శ్రీనివాసులు బాధ్యతలు

**ఎమ్మిగనూరు టౌన్ నవంబర్ 13 సూర్య న్యూస్** ఎమ్మిగనూరు టౌన్ సిఐగా వి శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా సీఐలను బదిలీ చేయడం



జరిగింది. ఎమ్మిగనూరులో పనిచేస్తున్న టౌన్ సిఐ సుదర్శన్ రెడ్డి విజయవాడకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కర్నూల్ లో సోషల్ మీడియా సైబర్ క్రైమ్ పనిచేస్తున్న సీఐ వి.శ్రీనివాసులు బదిలీపై ఎమ్మిగనూరు టౌన్ కి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా అక్రమ మద్యం,గంజాయి, నాటు సారా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, మట్కా లాంటివి నిర్వహిస్తే పోలీసులకు సమాచారం తెలియజేయాలని అలాంటి వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని వారిని కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. పోలీస్ సిబ్బంది కూడా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

## కొత్త పాడేరు పంట పొలాల

# బావిలో పడి తాపీ మేస్త్రీ మృతి

**పాడేరు నవంబర్ 13సూర్య న్యూస్:** పాడేరు పట్టణ సమీప కొత్త పాడేరు గ్రామ సమీప పంట పొలాల బావిలో పడి తాపీ మేస్త్రీ మృతి చెందిన సంఘటన కలకలం రేపింది. దీనికి సంబంధించి వివరాలు ఇలా




ఉన్నాయి. రోజు వారి మాదిరిగా కొత్త పాడేరు గ్రామ మహిళలు బుధవారం ఉదయం పంట పొలాల బావిలో బట్టలు ఉతుకడానికి వెళ్ళగా బావిలో శవమై తేలిన వుండడాని గుర్తించి బయంతో పరుగులు తీసి గ్రామంలో వెళ్లి జరిగింది చెప్పడంతో ఈ విషయం గ్రామస్తులు రెవిన్యూ అధికార్లకు, పోలీసులకు తెలియజేయడంతో సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని బయటికి తీశారు. మృతుని జేబులో ఆధార్ కార్డు వుండాడని గుర్తించి దాని ఆధారంగా మృతుడు సారిపల్లి. గంగరాజు,పారిపక గ్రామంగా, (ధర్మవరం) తూర్పు గోదావరి జిల్లా వాసిగా గుర్తించారు. కాగా పాడేరు లో గత కొన్నేళ్లుగా బ్రతుకు తెరువు కోసం తాపీ మేస్త్రీ గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. మద్యం తాగి పొరపాటున బావిలో పడి మృతి చెందాడా..? లేక ఎవరైనా తోసేశారా..? అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జి జి హెచ్ మార్చురికి తరలించారు. తోటి తాపీ మేస్త్రీ లకు పిలిచి వివరాలు సేకరిస్తున్నారు మృతుని కుటుంబానికి సమాచారం అందజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## జూనియర్ కళాశాలో మిడ్ డే మిల్స్

# ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు నవంబర్ 13 సూర్య న్యూస్:** సామాజిక సేవలో ముందుండే లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు అధ్యక్షులు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సత్యప్రకాష్ ఆధ్వర్యంలో బుధవారం




జూనియర్ కాలేజీ లో మిడ్ డే మిల్స్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు చేస్తున్న సామాజిక సేవ చైతన్య కార్యక్రమాలు ఎందరికో ఆదర్శనీయంగా నిలుస్తాన్నాయన్నారు. పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఊతం నిచ్చేలా మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు అందేందుకు ప్రత్యేక చొరవ చూపిస్తున్న లయన్స్ అధ్యక్షులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నలగట్ల సత్యప్రకాష్ ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ఇంటర్మీడియట్ పునాది లాంటిదని తెలిపారు. విద్యార్థులు ఇష్టపడి చదివి విజయాలు సాదించాలని కొరారు. లయన్స్ అధ్యక్షుడు నలగట్ల సత్యప్రకాష్ మాట్లాడుతూ.. అన్నింట్లో కన్న అన్న దానం మహాదానం గొప్పదన్నారు. విద్యార్థులు పడుతున్న బాధలు చూసి చలించి లయన్స్ క్లబ్ ద్వారా ఇంటర్మీడియట్ చివరి పరీక్షలు అయిపోయే వరకు మధ్యాహ్న భోజనం అందిస్తామని హామీ ఇచ్చారు. చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ద్వారా చేసే సేవా కార్యక్రమాల వలన నిజమైనా ఆత్మ సంతృప్తి కలుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు సెక్రటరీ షేక్మీరా హుస్సేన్, జెడ్పీ భూక్య ప్రసాద్, సభ్యులు డాక్టర్ సమ్మయ్య, కాంతాచారి, అడబాల నాగేశ్వరరావు, సురేష్, కళాశాల సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటమి గెలుపుకు నాంది : డీ.ఈ.వో. సామ్యూల్ పాల్

**కర్నూలు స్పోర్ట్స్ నవంబర్ 13సూర్య న్యూస్** ఓటమి గెలుపునీ నేర్పుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి సామ్యూల్ పాల్ వ్యాఖ్యానించారు. బుధవారం చిన్నటేకూరు వద్ద ఉన్న ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ గ్రౌండ్ లో అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా డి.ఇ.ఓ. సామ్యూల్ పాల్ మాట్లాడుతూ క్రీడా పోటీల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఆయన అన్నారు. అలాగే ఓడిపోతే కృంగిపోకూడదని, తదుపరి గెలుపుకు రేపు నాంది అవుతుందని అన్నారు. ఇది చరిత్ర చెప్పిన వాస్తవం అన్నారు. బాలల దినోత్సవ సందర్భంగా బాలబాలికలకు శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫుట్ బాల్



క్రీడలో పాల్గొనే క్రీడాకారులను కరచా లనంతో అభినందించి ప్రోత్సహిం చారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ కే.జె. రెడ్డి మాట్లా డుతూ తాము రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తామ న్నారు. ఇలాంటి పోటీలు విద్యార్థు లకు నిర్వహించటం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపల్ జస్మిత్ కౌర్, జిల్లా ఒలింపిక్ అసోసి యేషన్ అధ్యక్షుడు రామాంజనే యులు, సీనియర్ వ్యాయామ ఉపా ధ్యాయులు శ్రీనివాసులు, పరుశరా ముడు,ఐరాజు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర వాల్మీకి చైర్మన్...

## కప్పట్రాళ్ల బొజ్జమ్మకు సన్మానం

**కర్నూలు బ్యూరో నవంబర్ 13 సూర్య న్యూస్:** రాష్ట్ర వాల్మీకి చైర్మన్ గా ఎన్నికైన కప్పట్రాళ్ల బొజ్జమ్మను బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురు






జిల్లా నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా తెదేపా అధ్యక్షులు తిక్కా రెడ్డి, పార్ల మెంటు సభ్యులు పంచ లింగాల నాగరాజు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటే శ్వర్లు, కప్పట్రాళ్ల బొజ్జమ్మను సాదరంగా ఆహ్వానం పలికి, మర్యాదపూర్వకంగా శాలువా పోలమాలతో ఘనంగా సత్కరించారు. అలాగే పార్టీ అభివృద్ధికి పాటుపడిన వారికి ఎల్లప్పుడూ మంచే జరుగుతుందని,అందుకే పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పార్టీకి కట్టుబడి పార్టీ అభివృద్ధికి వెన్నుదన్నుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా  నాయకులు, కురుబ కురుమ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ తెలుగు సదస్సు

## బ్రోచర్ ఆవిష్కరణ

**తూర్పుగోదావరి /రాజానగరం నవంబర్ 13 సూర్య న్యూస్:** ఈనెల 27, 28 తేదీల్లో జరుగనున్న అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరించిన ఆదికవి



నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య వై. శ్రీనివాసరావు ఆవిష్కరించారు. దీనికి సంబంధించిన వివరాలు ఆయన తెలియజేస్తూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, మద్రాస్ విశ్వవిద్యాలయం మరియు ఎస్.వి.కె.పి.అండ్ డా.కె.ఎస్.రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పెనుగొండ సంయుక్త ఆధ్వర్యంలో "విశ్వర్షి వాసిలి వాఙ్మయ వరివస్య" అనే అంశంపై అంతర్జాతీయ తెలుగు సదస్సును ఈనెల 27, 28 తేదీల్లో పెనుగొండ కళాశాలలో నిర్వహిస్తున్నారని తెలిపారు. విశ్వర్షి ఇంటి పేరు వాసిలి ఇంట పెట్టిన పేరు వసంత కుమార్ అని సాహిత్య ప్రపంచానికి 50 పైచిలుకు పుస్తకాలతో రచయిత డా? వాసిలి వసంత కుమార్ గా 5 దశాబ్దాలుగా సుపరిచితులన్నారు. పాత్రికేయ రంగంలో కాలమిస్ట్ డా? వాసిలిగా, విశ్వర్షి వాసిలిగా గత 20 ఏళ్ళుగా పాఠకులకు పరిచితులు, పత్రికల సంపాదకునిగా అనుభవజ్ఞులుగా, 50 ఏళ్ళుగా యోగ సాధకులు, మాస్టర్ యోగమార్గంలో గురువులు, వీరి వ్మాయం పై విస్తృత పరిశోధనలు జరిగాయని తెలిపారు. వీరు మద్రాసు విశ్వ విద్యాలయం తెలుగు విభాగంలో మొదటి బ్యాచ్ ఎం.ఏ. విద్యార్థి, వ్మాయం పై మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి పి.హెచ్.డి. చేశారని, 50 కు పైగా గ్రంథాలు వ్రాసారని తెలిపారు. రెండు రోజుల సదస్సు ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నేటి నుంచి  గ్రంథాలయ వారోత్సవాలు

### మండల గ్రంథాలయ అధికారి అబ్దుల్ రసూల్




**ఏపీ స్టేట్ బ్యూరో నవంబర్ 13 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా, ఆలూరు నియోజక వర్గంలోనీ మండల కేంద్రమైన చిప్పగిరి గ్రంధాలయ కార్యాలయంలో నేటి నుంచి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్స వాలు నిర్వహిస్తున్నట్లు మండల గ్రంథాలయ అధికారి అబ్దుల్ రసూల్ తెలిపారు. బుధవారం గ్రంథాలయ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలతో పాటు బాలల దినోత్సవం పురస్కరించుకొని గ్రంథాలయ వారత్సవాలలో భాగంగా గురువారం ప్రారంభ వేడుకలు, శుక్రవారం పుస్తక ప్రదర్శన,మాదక ద్రవ్యాల పై అవగాహన, పుస్తక పఠన ప్రాముఖ్యత, శనివారం గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు ఎస్.ఆర్.రంగనాథన్, పాతూరి నాగభూషణం, ఎస్.జి.వెంకట రమణయ్య మొదలైన వారి గురించి స్మరించుకొనుట, ఆదివారం రచయితల సందేశాలు, సోమవారం చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు, మహిళలకు వివిధ రకాల ఆటల, మంగళవారం పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందిస్తామన్నారు. మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ఈ వారోత్సవాలలో  పాల్గొని విజయవంతం చేస్తూ పోటీల్లో విజేతలుగా నిలవాలని కోరారు.

### నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయాన్ని ప్రారంభించిన

## హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె పార్థసారథి

**సోమందేపల్లి నవంబర్ 13 సూర్య న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం, సోమందేపల్లి మండల కేంద్రంలోని అక్కమ్మ గారి కొండ వద్ద కొత్తగా నిర్మించిన శ్రీ హరిహర అయ్యప్ప





స్వామి దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. శ్రీ హరిహర అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆహ్వానం మేరకు హిందూపురం పార్లమెంటు సభ్యులు బి. కె పార్థసారథి, అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవం ఎంపీ బి.కె పార్థసారథి, చేతులు మీదుగా ప్రారంభోత్సవం  చేయించారు. ఈ సందర్భంగా హిందూపురం రోడ్డు నుండి అక్కమ్మ గార్ల దేవాలయం కొండపైకి, అలాగే నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయం వరకు,రోడ్డు వేయడానికి 10 లక్షల రూపాయలు శాంక్షన్ చేయిస్తానని హామీ ఇచ్చారు. నక్కలగుట్ట కాలనీలో  మసీదుకు కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం వినతిపత్రం నక్కలగుట్ట కాలనీవాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు సంజీవరెడ్డి, బుసయ్యగారి పల్లి లక్ష్మన్న, భాను,సీనియర్ టిడిపి నాయకులు గుట్టే గోవింద్,మహిళా మాజీ ఎంపీటీసీ సప్తగిరి కాలనీ రత్నమ్మ,ఉప్పర బాబయ్య, శరత్ చంద్ర,జెసిబి మారుతి,ఉప్పర గోపాల్, ఉప్పర బాబయ్య,జెసిబి రంగనాథ్, సప్తగిరి కాలనీ జాకాళ్ల గంగాధర్,దండోరా రామాంజనేయులు, టిడిపి యువ నాయకులుగోపాల్ యాదవ్, సప్తగిరి కాలనీ అశ్వర్థ నారాయణ, నల్లగొండరాయనిపల్లి హరి ప్రసాద్ యాదవ్, మైలార్ యాదవ్, ఓబులేసు యాదవ్,భక్తర్,టి డి బాబా, మాల ధరించిన అయ్యప్ప స్వామి భక్తులు అజంతా, గోరంట్ల శ్రీనివాసులు, నక్కలగుట్ట అనిల్ కుమార్,టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకి మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి పాలాభిషేకం

**దేవనకొండ (రూరల్)నవంబర్ 13సూర్య న్యూస్** గత కొన్ని రోజులుగా కప్పట్రాళ్ల ఫారెస్ట్ లోని యురేనియం తవ్వకాల గురించి ప్రజలు భారీ ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయం తెలిసిందే. నిన్నటి దినాన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యురేనియం తవ్వకాలను నిలుపుదల వేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామ ప్రజలు మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రి కి మరియు మంత్రులు రామనాయుడు, టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎమ్మెల్యేలు శ్యాంబాబు, దస్తగిరి మరియు ఆలూరు నియోజకవర్గం ఇన్చార్జి వీరభద్ర గౌడ్ కి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం చంద్రబాబు ఫోటోకు మహిళలు గ్రామ ప్రజలు పాలాభిషేకం చేశారు. స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తపరిచారు. మేము చేసిన విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం  విని మాకు న్యాయం చేసినందుకు ఎప్పటికి రుణపడి ఉంటామని తెలియజేశారు. మా గ్రామం ఫ్యాక్షన్ నుండి బయటికి వచ్చింది. ఒక ఐపీఎస్ అధికారి మా





గ్రామాన్ని దత్తత తీసుకొని  అభివృద్ధి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేయూతతో ఇంకా మేము అభివృద్ధి బాటలో  నడుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ కి , ప్రజా సంఘ ప్రతినిధులకు, వామపక్ష ప్రతినిధులకు మరియు జిల్లా కలెక్టర్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, ప్రోగ్రామ్ మేనేజర్ బి నారాయణ, చింతమను రవికుమార్, చింపిరాన్న, రైతు సంఘం అధ్యక్షుడు కే రాజు, మంగలి వెంకన్న , మధు మరియు గ్రామ ప్రజలు మహిళలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

### అనంతలో 14న వర్కింగ్ జర్నలిస్టుల

## APWJU సభ్యత్వ నమోదు

**మచ్చా రామలింగారెడ్డి APWJU రాష్ట్ర అధ్యక్షులు అనంతకు రాక**

**అనంతపురం నవంబర్ 13 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ APWJU అనంతపురం జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 14వ తారీకు




ఉదయం 10 గంటలకు గురువారం అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు ప్రారంభమవుతుంది రవి చైర్మన్ ఆర్గనైజింగ్ కమిటీ తెలి పారు. మన నాయకుడు ఉద్యమాల రథసారథి మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు APWJU సభ్యత్వ నమోదు కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా పాల్గొని 14వ తారీఖున అనంతపురంకు వచ్చి లాంఛనంగా ప్రారంభిస్తారు. జిల్లాలోని ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న పత్రికలు, ఫోటోగ్రాఫర్లు, కెమెరామెన్లు, సీనియర్ జర్నలిస్టులు అందరూ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని సభ్యత్వం తీసుకోవాల్సిందిగా రవి APWJU ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా చైర్మన్ విజ్ఞప్తి చేశారు.

### అలంకార ప్రియుడికి...

## ఘనంగా అభిషేకం

**మణుగూరు నవంబర్ 13 సూర్య న్యూస్:** పట్టణంలోని శివలింగాపురం పరిధిలో స్వయంబుగా వెలసిన శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయ సమీపంలో గల శివాలయం



పీఠంలో అర్చకులు అద్వైత్ శర్మ స్వామి, గురుస్వాములు యాకయ్య, విద్యాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం శ్రీ మణికంఠుడికి అష్ఠాదశ ద్రవ్యాలతో ఘనంగా అభిషేకం నిర్వహించారు. ముందుగా నిత్య పూజలో భాగంగా గణపతి, షణ్ముఖ, అలంకార ప్రియునికి అష్టోత్తర నామాలతో గురుస్వామి విద్యాసాగర్ రెడ్డి కన్నె స్వామితో పూజలు చేయించారు. అనంతరం మాలధరించిన స్వాముల గోత్ర నామాలతో ఆలయ అర్చకులు అద్వైత్ శర్మ స్వామి గౌరమ్మకు, వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వామికి ఎంతో ప్రీతికరమైన బుధవారం పర్వదినం పురస్కరించుకుని అయ్యప్ప స్వామిని జలంతో శుద్ధి చేసి వివిధ రకాల పండ్ల రసాలు, అష్టమూలికల తైలం, పన్నీరు, పంచామృతాలతో వేదమంత్రాల నడుమ అభిషేకం నిర్వహించారు. గంగజలం పసుపు, కుంకుమ, గంధం, విభూధితో శుద్ధి చేసిన జలంను దోషాలు తొలగించాలని మాలధరించిన అయ్యప్ప స్వాములపై చల్లి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో శివాలయం పీఠం గురుస్వాములు రమణయ్య, నాగేశ్వరరావు, మధు, ప్రశాంత్, వీరన్న, నరేంద్ర రెడ్డి, కన్నె స్వాములు, కత్తి స్వాములు, గంట స్వాములు రాజేంద్రప్రసాద్, గథ స్వాములు కనుకు రమేష్, పెరు స్వాములు పాల్గొన్నారు.

### ప్రభుత్వ వైద్యశాలలో విచారణ చేపట్టిన

## ఏరియా మెడికల్ అధికారి అజేంద్రరావ్

**పామిడి నవంబర్ 13 సూర్య న్యూస్ :** పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ వైద్యశాలపై కొంతమంది కలెక్టర్ కార్యాలయానికి డబ్బులు తీసుకుంటున్నారని ఫిర్యాదు చేయడంతో




దానికి స్పందించిన డిసి హెచ్ ఎస్ పాల్ రవికుమార్ ఆదేశాల మేరకు బుధవారం గుంటకల్ ఏరియా హాస్పిటల్ అధికారి అజేంద్రరావు ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. అనంతరం అక్కడ ఉన్నటువంటి రోగులు ప్రజలు మా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎవరు కూడా ఎక్కడ ఒక రూపాయి డబ్బులు తీసుకోకుండా ఉచితంగా సేవ చేయడమే గాక అన్ని రకాల అన్ని జబ్బులకు వైద్యం చేస్తున్నారు వైద్యం చేస్తున్న కొంతమంది గిట్టని వారు లేనిపోలు ఆరోపణలు చేసి కలెక్టర్ కార్యాలయానికి ఫిర్యాదు చేయడం సబబు కాదు నిజాయితీగా ఉంటే వారి ఆధారాలతో సహా ఫిర్యాదులు చేస్తే విచారణ కూడా నిక్కచ్చిగా చేస్తామన్నారు. అనంతరం అధికారి అజేంద్ర రావు పై అధికారులు ఆదేశాల మేరకు విచారణ చేపట్టాం ఈ నివేదికను పై అధికారులకు సమాచారం ఇస్తాం త్వరలో కూడా బీసీ హెచ్ ఎస్ పాల్ రవికుమార్ త్వరలో తెలియజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి, సంజీవ్ కుమార్, అనురాధ ఆరోగ్య మిత్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పెద్ద నంది దగ్గర ఏజెన్సీ ఉద్యోగిని

## విధులకు దూరం..!

**మహానంది నవంబర్ 13 సూర్య న్యూస్** మహానంది దేవస్థానంలో పనిచేయుచున్న ఒక ఏజెన్సీ ఉద్యోగిని విధులకు దూరంగా ఉంచినట్లు విశ్వాసనీయ సమాచారం. బుధవారం క్షేత్రంలో





దైవ దర్శనం చేసుకున్న అనంతరం ఒక భక్త బృందం పెద్ద నంది వద్ద ఫోటోలు తీసుకోవడానికి, అక్కడ కొద్దిసేపు ఉండి సేద తీరడానికి లోనికి వెళ్లారు. అక్కడ సాధారణంగా లోనికి వెళ్లడానికి కొంత రుసుమును అధికారికంగా వసూలు చేస్తారు. కానీ అక్కడ పనిచేసే ఏజెన్సీ ఉద్యోగిని ఒకరు భక్త బృందం నుండి రుసుము కు సంబంధించిన కొంత మొత్తాన్ని తీసుకొని వారిని లోపలికి అనుమతించారు కానీ రుసుము కు సంబంధించిన టికెట్టు వారికి అందజేయలేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. లోపలికి ప్రవేశించిన భక్త బృందం తిరిగి బయటికి వచ్చేటప్పుడు టికెట్ వివరాలు అడగగా మీరు పెద్ద నంది వద్ద మీకు కావాల్సిన అంతసేపు గడిపారు కదా మీకు టికెట్ తో ఏం పని ఉంది బయటికి వెళ్ళవచ్చని భక్తులకు సూచిస్తూ మీరు ఇక్కడ నుండి వెళ్లిపోవచ్చని హెచ్చరించినట్లు ఆరోపణలు వెలువత్తుతున్నాయి. ఈ వ్యవహారం ఆలయ అధికారులకు భక్త బృందం చేరవేసినట్లు తెలిసింది. దీంతో ఆలయ అధికారులు సీసీ కెమెరాలు పరిశీలించి అక్కడ ఉన్న ఏజెన్సీ ఉద్యోగిని విధుల నుండి తప్పించి ఇక మీ సేవలు ఇంతటితో చాలు మీరు ఇంటికి వెళ్ళవచ్చని మరల ఇక్కడ ఉద్యోగానికి రావాల్సిన అవసరం లేదని కరాకండిగా తేల్చి చెప్పి విధులనుండి తొలగించినట్లు విశ్వాసనీయ సమాచారం. దీనికి సంబంధించి ఆలయ వర్గాలు కూడా ఇది నిజమేనని చర్యలు తప్పవని ధ్రువీకరించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# కార్మిక,రైతంగా సమస్యల పరిష్కారానికై ఉద్యమిద్దాం

**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై నవంబర్ 26న జరిగే ర్యాలీ సమ్మెను జయప్రదం చేయండి**

**ఆదోని నవంబర్ 13సూర్య న్యూస్** రెవెన్యూ భవన్ లో అఖిల పక్ష సంఘాల ఆధ్వర్యంలో సమావేశం వేయడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ వెంకన్న అధ్యక్షత వహించగా ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి జి.వెంకప్ప, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి అంజిబాబు మాట్లాడుతూ  సర్వ సంపదులు సృష్టించి కార్మిక వర్గం ప్రజలకు తిండి పెట్టే రైతాంగంపై పెను భారం మోపి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్లకు,పెట్టుబడుదారులకు అనుకూలంగా గత 10 సంవత్సరాల నుండి బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు 19.28 లక్షల కోట్లు రుణమాఫీ, పనురాయితీ ప్రోత్సాహాలు పేరుతో ప్రజల ధనాన్ని దోచిపెటింది,విశాఖ స్టీల్ ప్లాంట్ తో సహ భారిపరిశ్రమలు,గనులు, సముద్రతీరన్ని కార్పొరేట్లకు బీజేపీ ప్రభుత్వం కట్టాబేడుతున్నది. ప్రభుత్వ రంగా పరిశ్రమలు




మొత్తాన్ని ప్రైవేట్ పరం చేయడం లేదా మూసివేయడం అనే విధానని బీజేపీ ప్రభుత్వ అమలు చేస్తుంది. బిజెపి ప్రభుత్వం దుర్మార్గమైన నాలుగు లేబర్ కోడ్లను తెంచి రైతులకు యమ శాపంగా మారాయి అన్నారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి అన్నారు. అంతే కాకుండా భావన నిర్మాణ,హమాలీ,ఆటో, రవాణా రంగం తదితర అసంగటిత కార్మికులకు సంక్షేమం అమలు చేయాలి. ప్రజలపై భారంగా మారిన నిత్యవసర ధరలను నీయంత్రించాలి. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు రాజు, ఏఐకేఎస్ జిల్లా నాయకులు వెంకటేసులు, లక్ష్మారెడ్డి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఎంకన్న, సిఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, పట్టణ కార్యదర్శి పి.ఎస్ గోపాల్, ఐఎఫ్టియు నాయకులు అఖండ, రసూల్, నరేష్, కుమార్,తదితర కార్మికులు పాల్గొని కార్మికుల సమస్యలపై మాట్లాడారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### రైల్వే డబుల్ లైన్ నిర్మాణం కోసం

# పొలాలు పరిశీలన

#### పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్

**రాయలసీమ కోఆర్డినేటర్ నవంబర్ 13 సూర్య న్యూస్** చిప్పగిరి గుంతకల్లు రహదారి పక్కన రైల్వే బ్రిడ్జి దగ్గర డబుల్ లైన్ నిర్మాణం కోసం బుధవారం పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ రైల్వే లైన్ కు సంబంధించిన పొలాలను ఆర్ఓఆర్ రికార్డులను పరిశీలించారు. చిప్పగిరి ఇన్చార్జి తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీత,సర్వే నారాయణ వీఆర్వోలు తదితరులు పాల్గొని ఆర్డిఓ భరత్ నాయక్ కు, రైల్వే డబుల్ లైన్ నిర్మాణం కోసం చేపట్టే పొలాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో భరత్ నాయక్ మాట్లాడుతూ రైల్వే డబుల్ లైన్ నిర్మాణ పనులు త్వర తగిన చేపట్టాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. పొలాలకు సంబంధించిన రైతులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. రైతులు ఏవైనా పొలాలకు సంబంధించిన సమస్యలు ఉంటే తెలియజేయాలని ఆర్డిఓ కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ గ్రామ కార్యదర్శులు పీఎం గోవిందప్ప, తలారి పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.





### ప్రజా సమస్యలు పరిష్కరించని

# తాసిల్దార్ శ్రీనాథ్..!

**తాసిల్దార్ శ్రీనాథ పై మండిపడిన ప్రజాసంఘ నాయకులు**

**పెద్దకడబూర్ నవంబర్ 13 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రైతు సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ రైతు సంఘం నాయకులు ఆంజనేయ మాట్లాడుతూ పెద్ద కడుబూరు మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరిగి తిరిగి రైతు అలిసిపోతారు తప్ప ఒక్క అర్జీకి కూడా పరిష్కరించ లేకుండా సీటికే పరిమితమైతున్నటువంటి తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని అలాగే మండల మండల సర్వేయర్ పూర్తిగా మండలంలో డామినేషన్ గా రైతుల పైన విరుచుకుపడుతుంది ప్రతి రైతు పైన విచ్చలవిడిగా రైతులను తిడుతూ రైతులను ఇబ్బంది పెడుతున్నటువంటి మండల సర్వే పైన చర్యలు తీసుకోవాలని అలాగే అనంతరం ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరుతో రైతులందరికీ 20 వేల రూపాయలు పెట్టుబడి సాయం కింద ఇస్తామని హామీ ఇచ్చింది కానీ ఎన్నికలు పూర్తయి అధికారం చేపట్టి ఆరు నెలలైనా రైతులకు ఇచ్చిన హామీ ప్రభుత్వం నెరవేర్చలేదు ఖరీఫ్ సీజన్ ముగిసింది రబీ సీజన్ ప్రారంభం అయింది కానీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడారైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయలేదు రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడివ్యవసాయం కోసం అప్పులు చేశారు ఇప్పటికైనా రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు 20 వేల రూపాయలు జమ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ %ూ×ఖూ% గా డిమాండ్ చేసి తాసిల్దార్ ఆఫీస్ ముందర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిక్కన్న ,నాగరాజు ఈరన్న వీరేష్ ,గోపాలు, ఇర్ఫాన్ జాఫర్ పటేల్, నూర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.







# టిడిపి సభ్యత్వం జిల్లా ప్రజలకు ఒక వరం

#### : జిల్లా అధ్యక్షులు వడ్డి అంజినప్ప

**హిందూపురం నవంబర్ 13సూర్య న్యూస్** స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ఎంతోప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పార్టీసభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఇది ఒక వరం అని శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డి అంజనప్పపేర్కొన్నారు. ఈసందర్భంగా హిందూపురం మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు కొల్లకుంట లో బుధవారం టిడిపి సభ్యత్వ నమోదుకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూఅన్ని రాజకీయపార్టీలకన్నాటిడిపి అమలుపరుస్తున్నటిడిపి సభ్యత్వ నమోదుకార్యక్రమంపార్టీలో గుర్తింపునిస్తూసభ్యత్వంతీసుకున్న వారు ప్రమాదానికి గురైతే అట్టివారికి ఇన్సూరెన్స్ మంజూరు చేసి వారి కుటుంబానికి ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందుపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలుకృషి చేస్తున్నారన్నారు. ఓ ప్రక్క ప్రజా సంక్షేమ,మరోప్రక్క ప్రజాభివృద్ధికి పాటుపడుతున్నారు, టిడిపి నాయకులు కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో టిడిపి సభ్యత్వం నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ డి .శివ శంకర్, ఇన్చార్జ్ శేఖర్ ,టిడిపి సీనియర్ నాయకులు మాజీ డీలర్ లక్ష్మీనారాయణ ,రామంజి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### డయల్ యువర్ హిందూపురం

# ఆర్టీసి డిపో మేనేజర్

**హిందూపురం నవంబర్ 13 సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని ఏ పీ ఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయంలో నేడు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదవకాశాన్ని పురం డిపో పరిధిలోని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. హిందూపురం డిపో పరిధిలోని బస్సులు ,రవాణా సౌకర్యం, ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డయల్ చేయవలసిన ఫోన్ నెంబర్ 9959225 858 డిపో మేనేజర్ తెలిపారు.



# మాదకద్రవ్యాల నిర్మూలణ మనందరి బాధ్యత : సిఐ సతీష్ కుమార్

**మణుగూరు నవంబర్ 13 సూర్య న్యూస్:** మాదకద్రవ్యాల నిర్ములించడానికి మనమందరం బాధ్యతగా వ్యవహరించాలని మణుగూరు సిఐ సతీష్ కుమార్ అన్నారు. బుధవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల గురించి పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అక్కడ నుండి ప్లకార్డులు చేతబూని అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ చేసి మానవహారం నిర్వహించారు. ఈ సంధర్భంగా సిఐ మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వినియోగం వలన విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, డ్రగ్స్, గంజాయి నివారణలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. నిషేధిత మత్తు పదార్థాలైన గంజాయి, కోకయిన్, హెరాయిన్ లాంటి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వివరించారు, చుట్టుపక్కలగాని మీ గ్రామంలో కానీ ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం అంధించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, గంజాయి రహిత ప్రాంతంగా గుర్తింపబడటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. అనంతరం ఎస్ఐలు మేడ ప్రసాద్, రంజిత్ లు మాట్లాడుతూ.. యువత పైనే దేశ బావిష్యత్తు ఆధారపడి ఉందని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. గంజాయి కొకైన్ , హెరాయిన్ , నల్ల మందు వంటి ఇతర వాటిని స్వీకరిస్తే కలిగే అనర్థాలు పై అవగాహన కల్పించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, డయల్ -100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





### 57 వ జాతీయ గ్రాంథాలయ వారోత్సవములను

# జయప్రదం చేయండి

**చిలమత్తూరు నవంబర్ 13 సూర్య న్యూస్ :** గ్రంథాలయాధికారి ఆర్ మల్లికార్జున మాట్లాడుతూ 14 వ తేదిన బాలల దినోత్సవము,15 వ తేదిన పుస్తక ప్రదర్శన,16 వ తేదిన గ్రాంథాలయం ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డా,,యస్.ఆర్.రంగనాథన్ పోతురి నాగభుషనం,అయ్యంకి వెంకటరమణయ్య మెదలగువారిని స్మరించుట 17 వ తేదీన కవి సమ్మెళనము,సెమినార్లు,రచయితల సందేశములు 18 వ తేదీన పాఠశాల విధ్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, మరియు క్రీడల పోటీలు 19 వతేదిన మహిళ దినోత్సవం 20 వ తేదిన డిజిటల్ గ్రాంథాలయముల పై విధ్యార్థిని, విధ్యార్థులకు అవగాహన మరియు గెలుపొందిన విధ్యార్థిని, విధ్యార్థులకు బహుమతులను ప్రాధానం చేయడం,జాతీయ గ్రాంథాలయ వారోత్సవముల ముగింపు కార్యాక్రమం నిర్వహించడమైనది కావున పాఠశాల విధ్యార్థిని, విధ్యార్థులు,గ్రాంథాలయ పాఠకులు మరియు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయలన్నారు.

### యురేనియం పరిశోధన కోసం బోర్ల తవ్వకాల ప్రక్రియను ఆపివేయాలని

## రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ప్రకటన హర్షించదగ్గ విషయం


**బీ.సి. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు దస్తగిరి**

**ఆదోని నవంబర్13 సూర్య న్యూస్** దేవనకొండ మండల పరిధిలో ని కప్పట్రాల గ్రామంలో యురేనియం లభ్యత పరిశోధన క్రమంలో ప్రజలు ఆందోళన చెందారు. ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లిన సమాచారం బట్టి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజల ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని ఇక మీదట ఈ అంశంపై ఎలాంటి ప్రక్రియ కొనసాగకూడదని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి ఈ విషయం హర్షించదగ్గ విషయమే, అని బీ.సీ.ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు పేర్కొన్నారు కావున కప్పట్రాళ్ల రిజర్వుడు ఫారెస్ట్ ఏరియా సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదు. అనికప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ లో యురేనియం లభ్యత, పరిశోధన కోసం బోర్ల తవ్వకాల ప్రక్రియను ఆపివేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రచారంపై ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కావున అక్కడ ఉన్నటువంటి గ్రామాల ప్రజలు ఎవరు భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు ఈ ప్రకటనపై హర్షం వ్యక్తం చేశారు.



# ఘనంగా తులసంబాదేవి బ్రహ్మా రథోత్సవం

**హిందూపురం నవంబర్ 13 సూర్య న్యూస్** నియోజకవర్గ పరిధిలోని గోపిందేవరపల్లి గ్రామంలో తులసాంబదేవి జయంతి సందర్భంగా బ్రహ్మ రథోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి వేద పండితుల వేదమంత్రాల నడుమ ప్రత్యేక ఆర్నాకర్ణ గురించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి మూల విరాట్ విగ్రహాన్ని రథంపై అధిరోహించి గ్రామ వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం పార్లమెంట్ మెంబర్ అంబికా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, లేపాక్షి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు నరసింహమూర్తి హాజరైనాడు. ఈ సందర్భంగా అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈరోజు తులసమ్మ దేవి జయంతి ఎంతో ఘనంగా జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. ప్రతి గ్రామంలో తులసమ్మ దేవిని పూజించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, బిజెపి నాయకులు శ్రీనివాసులు, అనిల్ కుమార్, గ్రామ పెద్దలు కూటమి ప్రభుత్వ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి నవంబర్ 13 సూర్య న్యూస్** మండలం లోని కమలపాడు రోడ్డు గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో కాకర్ల కృష్ణవేణి వర్ధంతి నిమిత్తమై ఆమె కుమార్తె పద్మ, భర్త సత్యనారాయణ, కుమార్తె లిఖిత వీరి కుటుంబము అగాపే ఆశ్రమంలో వారికి భోజనాలు సిద్ధపరిచారు. వారిది విజయవాడ అయితే ఉద్యోగరీత్యా గత 20 సంవత్సరాలుగా యాడికి లో నివాసం ఉంటున్నారు. ఎంతోమంది ఆశ్రమానికి ఏదో ఒక విధంగా సహాయం చేయాడం చూసిన వారు వారి వంతుగా, పద్మ అమ్మ జ్ఞాపకార్థమై ఆశ్రమంలో అన్నదానం చేశారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రొటోకాల్ పాటించలేదని ఎంపీడీవో పై

# టిడిపి మండల కార్యదర్శి ఆగ్రహం

**గోరంట్ల నవంబర్ 13 సూర్య న్యూస్** ప్రొటోకాల్ పాటించలేదని ఎంపీడీవో పై టిడిపి మండల కార్యదర్శి అశ్వర్థ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశాడు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2025 -26 కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో ఎన్నికైన ప్రజాప్రతి నిధులకు అలాగే మండల స్థాయి అధికారులకు రెండు రోజులు శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు, అయితే ఈ సమావేశంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి ఫోటో లేకపోవడంపై ఎంపీడీవో నరేంద్ర పై మండల కార్యదర్శి అశ్వత్ రెడ్డి మండిపడ్డారు. స్థానిక ఎంపీకే మర్యాద ఇవ్వని అధికారులు ప్రజలకు కూటమి నాయకులకు కార్యకర్తలకు ఏం మర్యాద ఇస్తారంటూ స్థానిక ఎంపీ నే మరిచిన అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులు కోరుతున్నట్టు వారు తెలిపారు. అయితే స్పందించిన ఎంపీడీవో నరేంద్ర పొరపాటున ఇలా జరిగిందని ఇకమీదట ఇలా జరగకుండా చూసుకుంటానని తెలిపారు.





### తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే

# వెన్నెముక లాంటివారు


**:మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్**


**పామిడి నవంబర్ 13 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి పదో వార్డు నందు బుద్దవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పిరా తెలుగుదేశం నాయకులు ఆధ్వర్యంలో చేపట్టారు ముందుగా పామిడి పట్టణంలో నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి వార్డులో ఉన్నటువంటి కార్యకర్తలకు సభ్యత్వ నమోదు చేయించడానికి నాయకులు వెళ్ళగా అక్కడ ఉన్నటువంటి కార్యకర్తలు స్వచ్ఛందంగా మా సభ్యత్వ నమోదులు చేయించుకునందూకు మనసారా స్వాగతం పలికారు అనంతరంమాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న నియోజకవర్గంలోని ఎప్పటికీ మెజార్టీ సాధించిన ఏకైక వార్డు ఏదైనా ఉందా అంటే కేవలం పదో వార్డు మాత్రమే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఈ వార్డులో మాత్రం ఎప్పటికీ తెలుగుదేశం పార్టీ ఓటమి చూడదు ఎందుకంటే ఈ వార్డు నుంచి వెళ్లినవారు చాలామంది పెద్దపెద్ద పదవులు అనుభవించారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా కార్యకర్తలు నా కుటుంబ సభ్యులు అనే విధంగానే భావించుకొని ప్రతి ఒక్కరు సభ్యత నమోదు చేస్తే వారి కుటుంబానికి భరోసా ఇచ్చే కార్యక్రమము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ కన్వీనర్ బొమ్మ మోహన్ సుంకప్ప ,గోపాల్, రఫీ, నల్ల బొ తుల శ్రీనివాసులు, రంగనాయకులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పిహెచ్సి తనిఖీ చేసిన జిల్లా ఇమినైజేషన్ అధికారి

**పత్తికొండ అక్టోబర్ 13 సూర్య న్యూస్** జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ వై నాగప్రసాద్ పుచ్చకాయల మాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వ్యాధి నిరోధక టీకాలను నిలువ ఉంచే గదిని పరిశీలించారు. అందులోని వ్యాధి నిరోధక టీకాలను ఎన్ని ఉన్నాయి ఎన్ని రకాల వ్యాక్సిన్స్ ఉన్నాయి అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా చిన్నహుల్తి గ్రామంలో ఎఫ్టిపి కార్యక్రమాన్ని పరిశీలించారు. అందులో భాగంగా పిల్లలకు నిమోనియా లక్షణాలను గుర్తించిన వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెళ్లాలని లేదా తెలియజేయాలని ఆయన అన్నారు. అలాగే పిల్లలకు వేసే వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోకుంటే వచ్చే వ్యాధుల గురించి మరియు వేయించుకుంటే నివారణ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ డాక్టర్ నాగాంబిక పి హెచ్ ఎన్ గంగరత్నమ్మ పర్యవేక్షకులు ఎం రవికుమార్ కే ప్రకాష్ రావు మరియు హెల్త్ ప్రొవైడర్ ఈ వాని ఏఎన్ఎం ఏ వాణి భాయ్ మరియు ఆశలు పాల్గొనడం జరిగింది





## మాచినేనిపాలెంకు మంచినీళ్లు రావా...?


**జగ్గయ్యపేట నవంబర్13 సూర్యన్యూస్** నియోజకవర్గంలోని వత్సవాయి మండలం మాచినేనిపాలెం గ్రామానికి గత ఆరు నెలల నుండి మంచినీళ్లు రావట్లేదని ఆ గ్రామస్థులు





ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. అధికారులకు ఫోన్ చేసి అడిగినా వరద వచ్చి మంచినీళ్ళ పైపులైన్లు కొట్టుకుపోయాయని సమాధానం చెబుతూ వస్తున్నారు.ఫోన్ చేసి అడగగా ఎల్టికల్ డిపార్ట్మెంట్ వారు కరెంటు లైను లాగలేదని ఒకరి మీద ఒకరు చెప్పుకుంటున్నారు.అసలు మాచినేని పాలెం గ్రామానికి అధికారులు మంచి నీళ్లు ఇస్తున్నారా లేదా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.ఈ గ్రామానికి మంచినీళ్లు తెచ్చుకోవాలంటే సుమారు మూడు కిలోమీటర్ల వెళ్లి మంచినీళ్లు తెచ్చుకుంటున్నారు. గ్రామానికి మంచినీళ్లు వచ్చేది ఎప్పుడో అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.దీనికి అధికారులు ఏం సమాధానం చెబుతారో వేసి చూద్దాం . లేకపోతే గ్రామస్తులతో రెండు రోజుల్లో పెద్ద ఆందోళన చేపడతామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

## తిరుమలగిరి ఆలయంలో
# కైశిక ద్వాదశి వేడుకలు



**జగ్గయ్యపేట నవంబర్13 సూర్యన్యూస్** కార్తీక మాసంలో కైశిక ద్వాదశి పర్వదినం సందర్భంగా బుధవారం తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వేడుకలు ఘనంగా జరిపారు ఉదయం 4.45 నుండి 5.45 గంటల వరకు శ్రీదేవి,భూదేవి సమేత ఉగ్రశ్రీనివాసమూర్తి ఆలయ మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారు.

## నాకు అప్పగించిన బాధ్యతను
# సమర్థవంతంగా నిర్వహిస్తా

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 13 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ శాసనసభ విప్ గా తనను నియమించినందుకు శాసనసభాధిపతి అధ్యక్షులు చింతకాయల అయ్యన్నపాత్రుడు కి



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ప్రభుత్వ విప్ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. శాసనసభ సమావేశాల్లో రెండో రోజు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రసంగిస్తూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. నా అక్క చెల్లెమ్మలు అంటూ గత ఐదేళ్లు వారిని వైయస్ జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని అన్నారు. మహిళా సంరక్షణ కార్యదర్శులుగా ప్రస్తుతం మనం పిలుచుకునే మహిళా పోలీసులకు ఒక్క శాఖ కేటాయించకుండా ఆరు శాఖలు కేటాయించారని స్పష్టమైన జాబు క్యాలెండర్ లేకుండా చేయడం విచారకరమని అన్నారు. వీరి బాధ్యతలు గ్రామ వార్డు సచివాలయాల సమస్యలు పరిష్కరించడం బాల్యవివాహాలు అరికట్టడం అంగన్వాడి భోజన నిర్వహణ క్వాలిటీని కూడా చెక్ చేయాలి.వారి బాధలను సాటి మహిళగా అర్థం చేసుకొని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేది నిర్దిష్టమైన జాబు చార్ట్ వారికి కేటాయించాలి. అంతేకాకుండా వారిని మహిళా విభాగానికి పరిమితి చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.

## కేబుల్ లైన్ కోసం గుంత తీసి వదిలేసిన
# కేబుల్ ఆపరేటర్లు

**స్పందించి వెంటనే మరమ్మతులు చేయించి క్లీన్ చేయించిన**

**హిందూపురం ఎంపీ బి.కె పార్థసారథి**

**పెనుకొండ నవంబర్ 13 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్న అల్విన్ కాలనీ,ఎక్సైజ్ స్టేషన్ పక్కన ఉన్న రోడ్డు వాహనాలు, ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది.





పోయిన ప్రభుత్వ హయాంలో తాగునీరు, కేబుల్ లైన్ కోసం రోడ్డు పక్కన గుంత తీసి మూయకుండా వదిలి వేశారు. ఈ కాలనీ వాసులు తమ రోడ్డు సమస్యను హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థసారథి,దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి తన సొంత నిధులతో జేసీబీ ద్వారా ఈ రోడ్డు గుండా ఉన్న ముళ్ల చెట్లు, పిచ్చి మొక్కలను, గుంతను పూడ్చి రోడ్డు వెడల్పు చేశారు. అల్విన్ కాలనీ వాసులు ఈ రోడ్డు విస్తరణ పనులు చేసినందుకు హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కే పార్థసారథికు,ధన్యవాదాలు తెలిపారు.తెలుగుదేశం పార్టీ నాయకులు హరి, జావిద్ ఈ రోడ్డు విస్తరణ పనులు పరిశీలించారు.

## అత్యంత వైభవంగా ఆంజనేయ స్వామి రథోత్సవం

**రాయదుర్గం నవంబర్ 13 సూర్య న్యూస్ :** 74 ఉడేగోళం గ్రామంలో కొలువుదీరిన శ్రీ ఆంజనేయ స్వామి రెండవ సంవత్సర రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.



తెల్లవారుజాము నుండి స్వామివారికి అనేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం అంగరంగ వైభ వంగా గ్రామంలోని యువకులు భారీ ఎత్తున దప్పు, మేళ తాళాల మధ్య నృత్యాలతో ఆంజనేయస్వామి వ్రతాన్ని పురవీధులు గుండా కులాల మధ్య లాగారు. ఈ నేపథ్యంలో భక్తులు భారీ ఎత్తున పాల్గొని మొక్కుబళ్ళు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామం నుండి కాక చుట్టుపక్క గ్రామాల నుండి భారీ ఎత్తున భక్తులు హాజరై రస్తవస్తామని తిలకిం చారు. ఇటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐ జయ నాయక్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# యురేనియం తవ్వకాలపై ప్రభుత్వ ప్రకటనను స్వాగతిస్తున్నాం

**ఐక్యంగా పోరాడిన ప్రజలకు అభినందనలు**

**దేవనకొండ (రూరల్ ), నవంబర్ 13సూర్య న్యూస్** ప్రజల పోరాటం నేపథ్యంలో యురేనియం తవ్వకాలపై ప్రభుత్వ ప్రకటన ను స్వాగతిస్తున్నామని ప్రజలకు మరింత భరోసా కల్పించవలసిన అవసరం ప్రభుత్వంపై ఉందని అఖిలపక్ష రాజకీయ పార్టీలు పేర్కొన్నాయి. బుధవారంనాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయం దగ్గర అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు సిపిఐ మండల కార్యదర్శి నరసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బి.వీరశేఖర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జున గౌడ్ వెలమకూరు సర్పంచ్ భాస్కర్, జనసేన నాయకులు నందు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాసులు, రైతు సంఘం నాయకులు సూరి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యురేనియం తవ్వకాల వార్తల నేపథ్యంలో మండల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురై ఉధృతమైన పోరాటం చేశారని ఆయా గ్రామాల దగ్గర రాస్తారోకోలు నిరసనలు అదేవిధంగా కలెక్టర్ కార్యాలయం ముట్టడి నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారని అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు అన్ని వర్గాల ప్రజలు పౌర సమాజం ఆయా గ్రామాల ప్రజలకు అండగా నిలిచారని తద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి చేశారని





పేర్కొన్నారు.. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీలు తమ తమ స్థాయిలలో ప్రజలకు అండగా నిలిచే ప్రయత్నం చేశారని పోరాటాలు నిర్వహించారని వారందరికీ ధన్యవాదాలు అని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వ ప్రకటన కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్ లోయురేనియం తవ్వకాలు లభ్యత కోసం గానీ పరిశీలన కోసం గాని ఎలాంటి తవ్వకాలు జరపమని పేర్కొంటున్నారని అయితే ప్రభుత్వం శాశ్వతంగా ఇక్కడ ఎలాంటి తవ్వకాలు ఉండవని ప్రజలకు భరోసా కల్పించే విధంగా ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పోరాటంలో అండగా నిలిచిన ప్రధానంగా మీడియాకు, విద్యావంతులు, మేధావులు, విద్యార్థులు, యువకులు ,మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు అదేవిధంగా రాష్ట్రస్థాయి వామపక్షాల నాయకులు జిల్లా కేంద్రంలోని వివిధ రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు మద్దతు పలికాయని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని పేర్కొన్నారు భవిష్యత్తులో మండలంలోని సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించేందుకు ఈ పోరాటం పూర్తిగా నిలిచిందని రాబోయే రోజుల్లో అందరూ కలిసి మండల సమగ్రభివృద్ధి కోసం కృషి చేద్దామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అయా రాజకీయ పార్టీల నాయకులు గిడ్డయ్య గౌడ్, యూసుఫ్, అశోక్, కౌలుట్ల ,కృప ,కృష్ణ, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంలో
# విద్యార్థులకు ప్లేట్లు బహుకరణ

**గోపాలపురం నవంబర్ 13 సూర్య న్యూస్:** పాఠశాలకు మౌలిక సదుపాయాలు మండల విద్యాశాఖ అధికారి ఏ మహేశ్వ రావు కోరారు. బుధవారం..మండల పరిషత్ ప్రాథమిక



పాఠశాల జెబి .గోపాలపురం నవంబర్ 14 "బాలల దినోత్సవం" సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పైడి సురేష్ బాబు అధ్యక్షతన మానవత పూర్వపు అధ్యక్షులు, ఎల్ఐసి, గుబ్బ లక్ష్మణరావు, స్వాతి, విద్యార్థులకు "డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం" లో "ప్లేట్లు పంపిణీ" మండల విద్యాశాఖ అధికారులు జి. శ్రీనివాసరావు, ఏ. మహేశ్వర రావు, విద్య కమిటీ చైర్మన్ బొర్రా కామేశ్వరి విద్యార్థులకు అందించారు. ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలకు భౌతిక, మౌలిక వసతులు సమకూర్చటానకి దాతల సహకారం ఎంతో అవసరమని అన్నారు. జేబీ స్కూలు ఎంతో చరిత్ర కలిగిన పురాతనమైన పాఠశాలని, ఇందులో చదువుకున్న విద్యార్థులు దేశ విదేశాలలో ఉన్నత ఉద్యోగాలు అధిరోహించారని, నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులందరూ భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్, లాల్ నెహ్రూను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. చాచా నెహ్రూ జన్మదినం సందర్భంగా ప్లేట్లు బహుకరించడం హర్షదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సయ్యద్ రషీదా, మానవత ఈసీ నెంబర్ జుత్తుగా సూర్య చంద్రం, వంట ఏజెన్సీ నిర్వాహకులు ఉందుర్తి వెంకాయమ్మ స్కావెంజర్ వెలుదూటి ఉష రాణి, సిఆర్పి కొయ్య నాగరాజు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపు లో వున్న ఎ క్స లేటర్ ను
# సీజ్ చేసిన తహసీల్దార్


**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 13 సూర్య న్యూస్ :** పెనుగంచిప్రోలు మండలం లోని సుబ్బాయ్యగూడెం గ్రామ ఇసుక ర్యాంపు లో ఆకస్మిక తనిఖీలు చేసిన తాసిల్దార్ లక్ష్మి ప్రియ




పెనుగంచిప్రోలు ఒకటి వ ఇసుక ర్యాంపు లో అక్రమంగా ఇసుక తరలించేందుకు సిద్ధంగా ఉన్నా ఎక్సలేటర్ ను సీజ్ చేసిన తహసీల్దార్ లక్ష్మి ప్రియ.ఇలాంటి సంఘ టనలు మండలం లో ఉంటే నా దృష్టి కీ తేవాలని తెలిపారు. ఎక్స లేటర్ ను సీజ్ చేసి పోలీస్ వారికి అప్పగించారు.ఇది ఇలా ఉండగా గత రెండు నెలల్లు నుండి ఇసుక దొం గలు ఎక్కు వై నారని గ్రామాల్లో ప్రజలు చెప్పుకుంటున్నా అధికారులు చూసి చూడనట్లు ఉంటున్నారని ప్రజలు అంటున్నారు. దీనికి ఉదాహరణ గత 10 రోజుల క్రితం ఇసుక -2- ర్యాంపు అనిగండ్ల పాడు రేవుల్లో గన్నవరం లోని విమాన స్టే డియం కు ఇసుక కావాలిఅ ని కొందరు కొన్ని వాహనాలు తో ఇలాగే ఇసుక తరలించడం తో పక్కనే వున్న అనిగండ్ల పాడు..శివా పురం గ్రామ స్తులు దీని వల్ల మా రహదారులు. పొలాలు పా డౌ తాయని. నిరసనలు ధర్నా లు చేయగా అక్కడ నుండి మునేరు వద్దు న వున్న సోబాయి గుడెం యంగానాయకుని పాలెం శనగపాడు రేపుల ల్లో కీ వచ్చి ఇసుక ను వివిధ వాహనాలు తో అనుమతులు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక ను తరలిస్తున్నారు. ఇలా ఇసుక ను తరలిస్తుంటే అధికారం లో వున్న కూటమి నాయకులకు తెలియదా! అన్ని గ్రామాల్లో ప్రజలు అనుకుంటున్నారు.ఇది ఇలాగే కొనసాగితే రాబోవు రోజుల్లో అధికారం లో వున్న కూటమి కీ ఇబ్బందులు తప్పవు..అంటున్నారు ప్రజలు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు డిఎస్సీ నియామకాల్లో
# వెయిటేజ్ ఇవ్వాలి

**కర్నూలు బ్యూరో నవంబర్ 13 సూర్య న్యూస్:** సమగ్ర శిక్ష ఉద్యోగులకు డిఎస్సీ నియామకాల్లో వెయిటేజ్ ఇవ్వాలని కోరుతూ బుధవారం స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు ను కలసి కోరినట్లు



రాష్ట్ర జేఏసీ కో కన్వీనర్ మొహమ్మద్ రఫీ తెలిపారు..రాష్ట్ర రాష్ట్ర జేఏసీ చైర్మన్ నాగేశ్వరావు ఆద్వర్యం లో ఎస్పిడి ను కలిశామన్నారు.. అలాగే హెచ్ ఆర్ పాలసీ ను అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ సందర్భంగా కె జిబివి ఉద్యోగులకు సమ్మె కాలం నాటి వేతనాలు మంజూరు చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కాంతారావు , కార్యదర్శి, ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు , వైస్ చైర్మన్, బొమ్మి నాగరాజు జేఏసీ నాయకులు కల్యాణి,జన్ మోడీ,బాలాజీ, వీరాంజనేయులు, పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి


**కర్నూలు బ్యూరో నవంబర్ 13సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యావసర ధరలు పెరిగిపోయాయని దీంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని




కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గకేంద్రంలోని సిపిఎం నేత నారాయణ స్వామి అన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయాల వద్ద తలపెట్టిన ప్రజా పోరు నిరసన కార్యక్రమాన్ని ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలన్నారు.ఉచిత ఇసుక విధానం ను అమలు చేసి పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించాలన్నారు.కార్యక్రమం లో నాయకులు ఈశ్వర్ గౌడ్,గోవర్ధన్ పాల్గొన్నారు.

## నీటిపారుదల శాఖ మంత్రిని కలిసిన తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**తాడపత్రి నవంబర్ 13 సూర్య న్యూస్:** తాడిపత్రి శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి సచివాలయం నందు నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడి ని కలసి తాడిపత్రి



నియోజకవర్గంలో చివరి ఆయకట్టు వరకు సాగు నీరు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోమని కోరారు. మరియు పెండెకల్లు రిజర్వాయర్ దిగువ ఉన్నటువంటి పూర్తి కానీ కాలువలను త్వరితిగతిన పూర్తి చేసే విధంగా చూడాలని కోరారు. ఈ కాలువలు పూర్తి అయితే పెండేకల్లు మొదలుకొని తాడిపత్రి మండలం బోడాయి పల్లి గ్రామం వరకు సాగునీరు అందించవచ్చునని మంత్రి కి వివరించారు.మంత్రి నిమ్మల రామా నాయుడు సానుకూలంగా స్పందిస్తూ వాటికి ఉన్న అడ్డంకులను తొలిగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు తాడపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డికి తెలియజేశారు.

# కొత్త కార్యవర్గం కొత్త యూసిలు..!

**ఏసిపి,టిపిఓ,టిపిబీఓ,జోన్ 8 లో ఉన్నారా..?**

**విశాఖపట్నం/గోపాలపట్నం/సెప్టెంబర్13 సూర్య న్యూస్** జీవీఎంసీ,జోన్8, 98వార్డు సాయి నగర్ కాలనీ లైన్ నెంబర్11,గోసాల సింహాచలం,సచివాలయం 248, పరిధిలో అణాధికారిక నిర్మాణంజరుగుతుంది,నూతనంగా వచ్చిన టౌన్ ప్లానింగ్ కార్యవర్గం,ఎసిపి, టీపిఓ,టిపిబివో,జోన్8 కి వచ్చిన తర్వాత అనధికారిక నిర్మాణాలపై పూర్తిస్థాయిలో నియంత్రణ ఉంటుందని ప్రజల భావించారు,జోన్8కి ఏసీపీగా వచ్చిన రామలింగేశ్వర రావు అసిస్టెంట్ సిటీ ప్లానర్గా పనిచేసిన అనుభవం ఉండడంతో ఆనాధికారిక నిర్మాణాలపై తగు చర్యలు ఉంటాయని అభిప్రాయంతో ప్రజలు ఉన్నారు కానీ జోన్8కు వచ్చిన అతి కొద్ది రోజుల్లోనే అనాధికారిక నిర్మాణాలు ఊపు అందుకున్నాయి టీపీఓ పద్మ,టిపిబీఓ గోపన్న, ప్రజలకు అందుబాటులో లేరన్న అభియోగాలు వినిపిస్తున్నాయి ఫిర్యాదులపై చర్యలు తీసుకోవడంలో అలసత్వం చూపిస్తున్నారని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు



కూటమి ప్రభుత్వంలో క్రొత్తగా వచ్చిన తరువాత టౌన్ ప్లానింగ్ రథసారథులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునే దిశగా అడుగులు వేస్తే మంచిదని స్థానిక నాయకులు ప్రజలు అభిప్రాయపడుతున్నారు ఇప్పటికే జోన్ 8 పరువు ఏసీబీ అధికారుల చేతిలో ఉంది అవినీతి నిరోధక శాఖ ఇప్పటికే జోన్8పై నిఘా ఉంచినట్టు విశ్వసనీయ సమాచారం గతంలో అనేకమైన సోదాలు జరిగాయి ఇప్పటికైనా అధికారులు తమకున్న సీనియార్టీ సిన్సియారిటీ చూపించి జోన్8లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను కట్టడి చేసి జోనైట్ పురోగతికి తోడ్పడు చిత్తశుద్ధి చూపించి జోనైట్ పరిధిలో ఉన్న వార్డుల అభివృద్ధి దిశగా అడుగులు వేసేల అధికారులు ప్రభుత్వానికి సహకరించి అనాధికారిక నిర్మాణాలపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టకుండా చూసుకుంటూ ప్రజల మన్నుల్ని పొందాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మాష్టార్ అవతారమెత్తిన కలెక్టర్ ఎ ఎస్ దినిష్ కుమార్

**పాడేరు నవంబర్ 13 సూర్య న్యూస్:** పెదగరువు గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సందర్శించి పాటశాల పరిసరాలు, మరుగుదొడ్లు పరిశీలించారు.






మరుగుదొడ్లలో సానిటరీ నేప్కిన్స్ పడివుండటాన్ని గుర్తించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్త పరుస్తూ వాటి డిస్పోజల్ కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్కడ విద్యార్థుల విద్యా సామర్ధ్యాలను పరీక్షించారు. ఈ సందర్బ0గా మాష్టారి అవతారమెత్తిన కలెక్టర్ విద్యార్ధులకు లెక్కలు నేర్పించి వారితో లెక్కలు చేయించారు. బూర్జ పంచాయతి ఫరిధిలో గల డోలీ గ్రామాలైన కొండయ్యపాడు, పటకదౌడ గ్రామాలలో పర్యటించి గ్రామస్తులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులు వారి గ్రామాలకు మంజూరైన జిఎస్బి, మెటల్ రోడ్ల స్థానంలో బిటి రోడ్డు మంజూరు చేయాలని కోరగా సాధ్యాసాధ్యాలు పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. బూర్జ నుండి సొంటారిపాడు మీదుగా దిగసల్తంగి గ్రామానికి ఆరు కిలో మీటర్ల అన్ ఫార్మ్డ్ రహదారి నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు.ఈ పర్యటనలో తహసిల్దార్, ఎంపిడిఓ రమాదేవి, డిఇఇ లు ధృవకుమార్, రాజబాబు, ఎఇఇలు ఈశ్వరి, సంజీవరావు, జగదీస్ బాబు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## మాధవరం హైస్కూల్లోని విద్యార్థుల కు అవగాహన సదస్సు





**మంత్రాలయం నవంబర్ 13 సూర్య న్యూస్** మంత్రాలయం మండలం మాధవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా అధికారులు ఆదేశాల మేరకు బుధవారం మాధవరం యస్ ఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చట్టం పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా యస్ ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు, చిన్న పిల్లల పై జరిగే నేరాల గురించి, రోడ్ ప్రమాదాలు గురించి, సైబర్ నేరాలు గురించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని హై స్కూల్ విద్యార్థులకు వివరించారు. అలాగే 100,108,1098,1930, ఈవ్ టీజింగ్ గురించి తప్పు చేస్తే వాటికి ఉన్న సెక్షన్ గురించి వివరించారు.

## సైనిక సంఘం డివిజనల్ సమావేశం

**ప్రొద్దుటూరు నవంబర్ 13 సూర్య న్యూస్** స్థానిక పట్టణం నందు బుధవారం ఉదయం ఎన్జీవో హోం నందు సైనిక సంఘము డివిజనల్ మీటింగ్ సమావేశం ఏర్పాటు చేశారు.







ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సైనిక వెల్ఫేర్ ఆఫీసర్, ఐజీ రఘురామయ్య, కడప ఆఫీస్ సిబ్బంది, రాజ్య సైనిక్ వెల్ఫేర్ కార్యాలయం విజయవాడ నుండి రావడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బ్రీగాడిర్ వి, వెంకట్ రెడ్డి వి ఎస్ ఎం రిటైర్డ్ డైరెక్టర్, సైనిక్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు రావడం జరిగింది. ఈ సమావేశంలో ప్రెసిడెంట్ నేట్ల బాల వీరారెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు లో సైనిక సంఘానికి కార్యాలయం నిర్మాణము, సైనిక్ సర్కిల్ నిర్మాణము, మాజీ సైనికులకు ఇంటి స్థలాలు, ప్రభుత్వం నుండి ఇప్పించుటకు సహకరించాలని కోరారు. డైరెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ సైనికులు, వీర నారీమణులు, వారి సమస్యలను తెలిపారు. డైరెక్టర్ అన్ని సమస్యలు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ విడుదల

**కర్నూలు బ్యూరో నవంబర్ 13 సూర్య న్యూస్:** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ను కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం లోని మొలగవల్లి గ్రామంలో సర్పంచ్



మోహన్ రాజు మరియు పంచాయతీ కార్యదర్శి వెంకట నాయుడు చేతుల మీదుగా గ్రంథాలయ అధికారి విజయభాస్కర్ నేపథ్యంలో పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు మొలగవల్లి గ్రామంలో శాఖ గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ వారోత్సవాలలో పాఠకులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొని గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ వారోత్సవాల నందు ప్రతిరోజు వివిధ కార్యక్రమాలలో భాగంగా బాలల దినోత్సవం పుస్తక ప్రదర్శన వ్యాసరచన క్విజ్జు వకృత్వ పోటీలు క్రీడల పోటీలు మరియు మహిళా దినోత్సవం వంటి కార్యక్రమాలతో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

# ఇసుక పాలసీ పై ప్రభుత్వం పునరాలోచన చేయాలి

### జీఎస్టీ రద్దు హర్షణీయం:పీసీసీ సభ్యులు జ్యేష్ట సతీష్ బాబు సూచన

**గోపాలపురం నవంబర్ 13 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇసుక పాలసీపై పునరాలోచన చేయాలని పిసిసి సభ్యులు జ్యేష్ఠ సతీష్ బాబు ప్రభుత్వానికి సూచన చేశారు .ఈ మేరకు ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు ఉచిత పాలసీ అమలు చేయడం సబబేనని అలాగే ఇసుక అమ్మకాలు కొనుగోళ్లకు జీఎస్టీ రద్దు చేయడం హర్షణీయమని ఆయన పేర్కొన్నారు .వీటితోపాటు ఇసుక లోడింగ్ విషయంలో మిషన్లు నిషేధించడం రవాణా విషయంలో భారీ వాహనాలు రద్దు చేయడం మెచ్చుకోదగ్గ అంశమన్నారు. అయితే ఇసుక పాలసీపై పునరాలోచన చేసి టెండర్లు ద్వారా ప్రైవేట్ అమ్మకాలు చేపట్టాలని తద్వారా ప్రభుత్వాదాయాన్ని మెరుగుపరిచే ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఉచిత పాలసీ ద్వారా ప్రజలకు మేలే జరుగుతుందని ఈ నేపథ్యంలో ఈ పాలసీ పక్కదారి పట్టకుండా తగిన చర్యలు కూటమి ప్రభుత్వం తీసుకోవాలన్నారు. ప్రజలకు అవసరమైన నిర్ణీత ఇసుకను నిబంధనల మేరకు ఉచిత సరఫరా చేస్తూ మిగిలిన ప్రైవేటు కట్టడాలు, నిర్మాణాలు వగైరా అవసరాలకు కావలసిన ఇసుకను టెండర్లు ద్వారా అమ్మకాలు చేపడితే ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందన్నారు. గతంలో మాదిరి టెండర్లు నిర్వహించి క్వారీలను కాంట్రాక్టర్లకు అప్పగిస్తే తద్వారా వచ్చే ఆదాయం లో సీనరేజి ద్వారా స్థానిక సంస్థలు బలపడతాయన్నారు. ఈ పద్ధతి ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరడమే కాకుండా జిల్లా పరిషత్ ,మండల పరిషత్తు ,గ్రామపంచాయతీలు ప్రతి ఏడాది నిర్ణీత ఆదాయాన్ని పొందే అవకాశం ఉందన్నారు. ఈ పద్ధతి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం వల్ల స్థానిక సంస్థలకు ఈ ప్రయోజనాలు సమకూరాయన్నారు .ఉచితం పేరుతో అక్రమ వ్యాపారం



విస్తరిస్తుందని వాహనదారులు మాత్రమే అధిక లబ్ది పొందుతారన్నారు. ఫలితంగా ప్రభుత్వ ఆదాయానికి గండిపడడం మినహా ఉపయోగం ఏమీ లేదన్నారు. రాష్ట్రంలో దాదాపు వెయ్యి కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉందని ఇందులో ఎన్నో నిక్షేపాలు లభ్యమవు తున్నాయన్నారు. దానిలో భాగంగానే కృష్ణానది ప్రాంతంలో నాణ్యమైన ఇసుక లభిస్తుందన్నారు. ఆయా ప్రాంతాల్లో గల క్వారీలకు టెండర్లు నిర్వహించి కఠినమైన నిబంధనలు అమలు చేస్తే ఇసుక అక్రమ రవాణా అరికట్టవచ్చన్నారు .లేదంటే ఉచితం కాస్త అనుచితంగా మారిపోయే అవకాశం ఉందన్నారు .రాష్ట్రంలో గత పదేళ్లుగా అదే జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఇసుక పాలసీ అమలలో లోడింగ్ కు మిషన్లు నిషేధించడం రవాణా కు భారీ వాహనాల అనుమతి లేకపోవడం సమచితంగానే ఉందని అయితే ఈ ప్రక్రియ దీర్ఘ కాలం పాటు కొనసాగించడం కష్టమవుతుందన్నారు.అధిక అవసరాల పేరుతో మిషన్లు, టిప్పర్లు రంగంలోకి వచ్చే అవకాశాలు లేకపోలేదన్నారు .అందుకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం ముందుగానే మేల్కొని క్వారీలకు టెండర్లు ద్వారా కాంట్రాక్టర్లను నియమించి ప్రజలకు అవసరమైన ఇసుకను నిబంధనల మేరకు నిర్ణీతంగా ఉచిత సరఫరా చేస్తూ ప్రైవేటు అవసరాలకు అమ్మకాలు చేపట్టాలన్నారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఇందుకోసం మైనింగ్ , రెవెన్యూ, పోలీస్ అధికారులతో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు.గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున ఇసుక దోపిడీ జరిగిందన్నారు.కోట్ల రుపాయులు అక్రమార్కుల పరమయ్యాయన్నారు.కొంత మంది అధికారులు ప్రజాప్రతినిధులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి తమ జేబులు నింపుకున్నారన్నారు.ఈ విధానాలకు చెక్ పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే రీతిలో ఇసుక పాలసీలో చేర్పులు మార్పులు చేపట్టాలని అభ్యర్ధించారు. తద్వారా సియం చంద్రబాబు ప్రజల అభిమానాన్ని పొందగలుగుతారు అని జ్యేష్ఠ సతీష్ బాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మట్టపర్తి రామ్మోహనరావు,కౌలురి రతన్ రాజు,పిట్టా రామారావు,బాబాజిరావు, సురిబోయిన సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## యం. ఎల్. సి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలన




**తాళ్ళపూడి నవంబర్ 13 సూర్య న్యూస్ :** తహసీల్దార్ బీర రవీంద్రనాథ్ డిసెంబర్ 5వ తేదీ న జరగనున్న టీచర్ యం. ఎల్. సి పోలింగ్ కేంద్రం ఐన పరస పద్మ రాజారావు జిల్లా పరిషత్ హై స్కూల్ ఉత్తరం వైపు మొదటి గది ని పరిశీలించారు. టాయిలెట్స్, ఫర్నీచర్,డ్రింకింగ్ వాటర్, మొదలైన సౌకర్యాలను పరిశీలించి ర్యాంపు ఏర్పాటు కొరకు తాళ్లపూడి సెక్రటరీ వారికి తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ భారతి, ఏ.యస్. ఓ జోడాల వెంకట్, హెడ్ మాస్టర్ మేడం సుబ్బ లక్ష్మి పాల్గొన్నారు మొత్తం 61 మంది ఓటర్లుగా నమోదు అయ్యారు.

## ప్రజా ప్రతినిధులకు ప్రోటోకాల్ పాటించరా

### అధికారుల తీరుపై జడ్పిటిసి నీలం భాస్కర్ మండిపాటు

**బుక్కరాయసముద్రం నవంబర్ 13 సూర్య న్యూస్** ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ పాటించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని



బుక్కరాయ సముద్రంమండల జడ్పిటిసి మెంబర్ భాస్కర్ తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సల్మాన్ కలసి సమస్యను వివరించారు జరిగింది.ఈ సందర్భంగా జడ్పిటిసి భాస్కర్ మాట్లాడుతూ ప్రజలచేత ఎన్నుకోబడిన సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసికి ఎందుకు ప్రోటోకాల్ పాటించలేదని ఎంపీడీవో సల్మాన్ నిలదీశారు. ప్రభుత్వ కార్యక్రమాలలో అనేకమార్లు అధికారులు ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన ప్రజాప్రతినిధులకు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో పాటు ప్రోటోకాల్ కూడా పాటించడం లేదని మండిపడ్డారు.ఇదేం పద్ధతి బాగాలేదని తెలియజేశారు.కేకే అగ్రహారం గ్రామంలో పౌర హక్కుల సమావేశానికి జిల్లా కలెక్టర్ ఎస్పీ జిల్లా అధికార యంత్రాంగం అంతా వచ్చి సమావేశం నిర్వహించగా వాటికి తనను ఎందుకు ఆహ్వానించలేదని నిలదీశారు.అంతేకాకుండా మండల కేంద్రంలో రెండు రోజులుగా జరుగుతున్న గ్రామాల అభివృద్ధి పై ప్రణాళిక శిక్షణ సమావేశాలకు జడ్పిటిసి తో పాటు పలువురికి ఎంపీటీసీ సర్పంచులకు ఎందుకు ఆహ్వానించడం లేదని మండిపడ్డారు. దళిత ప్రజా ప్రతినిధి అయి ఉండి కూడా తమకు ప్రోటోకాల్ కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఇలాగే కొనసాగితే జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తామని తెలిపారు.

## హుకుంపేట మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

**పాడేరు నవంబర్ 13 సూర్య న్యూస్:** జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ బుధవారం హుకుంపేట మండలంలో సుడి గాలి పర్యటన చేసి పలు అంశాలు సమీక్షించి పలు సూచనలు జారీ చేసారు.ముందుగా హుకుంపేట మండలం అండిబ పంచాయతి పివిటిజి హేమ్లెట్ గ్రామం నక్కగొయ్యి సందర్శించారు.నక్కగొయ్యిలో గ్రామస్తులు ఆప్యాయంగా మంగల హారతులతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పిఎం జన్మన్ కింద మంజూరైన గృహాలపై ఆరా తీసిన కలెక్టర్ ఇంకా పదిమందికి గృహాలు అవసరమని గుర్తించారు.పిల్లలకు వివాహాలు జరిగినప్పటికీ జాబ్ కార్డు విభజన జరగా నందున వెంటనే జాబ్ కార్డులు పొందాలని సూచించారు.గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని డిఇఇ రాజబాబును ఆదేశించారు. అండిబ నుండి ఎగువమోదపుట్టు గ్రామానికి ఆరు కిలో మీటర్ల రహదారి నిర్మాణానికి గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా పలువురు తమకు







పించన్లు అందటం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా కొంతమంది అధిక విద్యుత్ వినియోగం, భూములు మ్యుటేషన్ కాకపోవడం లాంటి సమస్యలున్నందున మంజూరు కాలేదని అధికారులు వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ ఆయా ఫిర్యాదులను పూర్తి స్థాయిలో విచారించి తదుపరి చర్య నిమిత్తం నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అన0తరం భీమవరం పంచాయతిలో విడివికె కేంద్రానికి చేరుకొని చీపుర్ల తయారీని పరిశీలించి వారి ఆదాయం గూర్చి ఆరా తీసారు.చీపుర్లకు ఒక బ్రాండ్ పెడితే మంచి ధర లభిస్తుందని, చేసే ప్రతి పనికి అదనపు విలువలు జోడించడం ద్వారా అధిక లబ్ది పొందవచ్చని, అవసరమైతే మార్కెట్ సదుపాయం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలతో కాసేపు ముచ్చటించారు. వారికీ పౌష్టికాహారం గూర్చి ఆట పాటల ద్వారా చదువు నేర్చుకోవటం గూర్చి, పరిశుభ్రత గూర్చి వివరించారు.అక్కడినుండి గుమ్మడిగుండువ పివిటిజీ గ్రామం చేరుకోగా గ్రామస్తులు రహదారి మంజూరుకు విజ్ఞప్తి చేసారు. పివిటిజీ గ్రామానికి పిఎం జన్మన్ కింద రహదారి మంజూరు చేయడం జరుగుతుందని హామీ ఇస్తూ 11 మండలాల ఫరిధిలో అలాంటి గ్రామాలను గుర్తించి నివేదిక అందజేయాలని డిఇఇ ధృవకుమార్ ను ఆదేశించారు.

## బాల్య వివాహాలను ప్రోత్సహిస్తున్న....

# ఐ.సి.డి.ఎస్ జిల్లా అధికారి శారదను తక్షణమే సస్పెండ్ చేయాలి

**కర్నూలు నవంబర్ 13సూర్య న్యూస్** బాల్య వివాహాలను ప్రోత్సహిస్తున్న ఐ.సి.డి.ఎస్ జిల్లా అధికారి శారదను తక్షణమే సస్పెండ్ చేయాలని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య



వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి డిమాండ్ చేశారు. కర్నూలు నందలి స్థానిక కలెక్టరు కార్యాలయం ముందు యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో పట్నం రాజేశ్వరి మరియు సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రుద్రాక్షల ఇందిరాదేవి,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మాదాసు నాగరాజు సమాచార హక్కు చట్టం అధ్యక్షులు జయన్న లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ వందల సంఖ్యలో బాల్య వివాహాలు జరుగుతున్న జిల్లా ఐ.సి.డి.ఎస్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ బాల్య వివాహాలను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన 13 సంవత్సరాల బాలికను ఆదోని పట్టణానికి చెందిన కోంద్రు దస్తగిరి అను అతను వివాహం చేసుకోవడం జరిగిందని ఈ విషయాన్ని జిల్లా ఐ.



సి.డి.ఎస్ అధికారి శారద దృష్టికి పోలీసుల దృష్టికి తీసుకెళ్లిన స్పందించలేదని సరియైన విచారణ జరపలేదని ఆమె తెలిపారు. ఎమ్మిగనూరు సిడిపిఒ కాశమ్మను విచారించి వివాహం కాలేదని చెప్పిందని అందువల్లనే ఆమెను వదిలేసినామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు. ఆదోని టౌన్, ఎమ్మిగనూరు సి.డి.పి.ఓ, లు, ఐ.సి.డి.ఎస్ జిల్లా అధికారి శారదలు కలిసి బాల్య వివాహాలను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పక్క బాల్యవివాహాలను అరికడతామని,బాలికను చదవనిద్దామని, బాలికను ఎదగనిద్దామని గోడలపై రాసుకునే వ్రాతలు రాతలు గానే మిగులుతున్నాయని ఆచరణలో మాత్రం శూన్యం అని ఆమె అన్నారు.ఐ.సి.డి.ఎస్ అధికారులు 13 సంవత్సరాల బాలికకు వివాహం జరిగిందంటే పట్టించుకోకుండా,చోద్యం చూసుకుంటూ,విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆమె తెలిపారు. బాల్య వివాహాలను పట్టించుకోని జిల్లా ఐ.సి.



డి.ఎస్ అధికారి శారదపై ఎమ్మిగనూరు, ఆదోని సి.డి.పి.ఓ లపై సమగ్ర విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఐ.సి.డి.ఎస్ అధికారులు ధర్నా దగ్గరకు వచ్చి సమాధానం చెప్పాలని మహిళలు బైఠాయించగా కలెక్టరు కార్యాలయం %ూ.ూ%. గారు మహిళల దగ్గరకు వచ్చి కలెక్టరు దృష్టికి తీసుకెళ్ళి చర్యలు తీసుకునేలా చూస్తానని హామీ ఇచ్చి ధర్నాను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక సభ్యులు భారతమ్మ,కటికె భాను,హుస్సేన్ బి, ఆకుతోట పద్మావతి, ఎలిశమ్మ,ఈరమ్మ దస్తగిరమ్మ, ఖాసింబీ, అమీనాబీ, షేకూన్ బీ, లక్ష్మేశ్వరి, రత్న, జానకి, రాధమ్మ,ఈరమ్మ, రంగమ్మ, సుశీల, మరియమ్మ తదితర మహిళలు పాల్గొనడం జరిగింది.

సూర్య

గురువారం 14 నవంబర్, 2024

# అక్రమ కట్టడ పునాది కూల్చివేత

**సూర్య న్యూస్ కథనానికి స్పందన**

**పాడేరు నవంబర్ 13సూర్య న్యూస్:** పాడేరు పట్టణ నడిబొడ్డున డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయానికి ఆనుకొని ఉన్న పంచాయతీ స్థలాన్ని ఓ గిరిజనేతర మహిళ





గిరిజన మహిళా పేరిట బినామీ పేర్లతో స్వయానా జిల్లా కలెక్టర్ ఆదేశాలను కూడా బేఖాతర్ చేస్తూ ఆక్రమించి పునాది నిర్మాణం చేస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే... దీని మంగళవారం సూర్య న్యూస్ పంచాయతీ స్థలం కబ్జా గిరిజ నేతర కట్టడాలకు గిరిజనమహిళ బినామీ అనే శీర్షికతో ప్రచురించిన విషయం తెలిసిందే... కాగా సాక్షి వార్త కథనానికి స్పందించిన పంచాయతీ అధికారి, రెవిన్యూ అధికార్లు జె సి బి తీసుకొని వెళ్ళి పునాదులు, పిల్లర్లు పడగొట్టారు.అయితే బినామీ గా వ్యవహరిస్తున్న గిరిజన మహిళ అధికారులతో వాగ్వివాదానికి దిగి ఇది నా స్థలం నేను ఒక్కపుడు దీన్ని కొనుకొన్నానని చెప్పసాగితే.. పంచాయతీ స్థలాన్ని కొనడానికి మరెవ్వరూ.. అమ్మడానికి వారెవ్వరూ... ఇది పంచాయతీ స్థలమని, అధికార్లకు బెదిరిస్తే పిర్యాదు చేసి కేసు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించడంతో ఆ గిరిజన మహిళ వెను తిరిగిన పరిస్థితి నెలకొంది... కాగా పలువురు సాక్షి మీడియా మిత్రులకు మంచి పని చేశారని అభినందించారు.

# శ్రీ మురుగన్ ఫ్లెక్స్ ప్రింటింగ్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి







**విజయవాడ నవంబర్ 13 సూర్య న్యూస్** వన్ టౌన్ కొత్తపేటలోని శ్రీ మురుగన్ ఫ్లెక్స్ ప్రింటింగ్స్ ను బుధవారం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనా రాయణ (సుజన చౌదరి ) ప్రారంభించారు. ఫ్లెక్సీ షాప్ యజమానులు గూడేల శ్రీనివా సరావు, తమ్మిన మేఘనాథ్ కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బైగ్ ,పైలా సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు జూట్ బ్యాగ్ లు తయారీ పై శిక్షణ తరగతులు

**తూర్పుగోదావరి /గోకవరం నవంబర్ 13 సూర్య న్యూస్:** మహిళలను సమాజంలో గౌరవంగా బ్రతికేలా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జ్యూట్ బ్యాగులు తయారీ శిక్షణ




కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఫౌండర్ స్వర్ణలత తెలిపారు. గోకవరం లోని స్వర్ణ లత మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సం దర్భంగా స్వర్ణ లత మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాల లో పేద మధ్యతరగతి మహిళలకు చేతివృతుల్లో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తూ స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం మహిళలకు జుట్ బ్యాగ్ లు నేర్పించటం ప్రారంభిస్తున్నా మన్నారు.మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం లో మా స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ కీలక పాత్ర పోషిస్తుంది అని సంస్థ ఫౌండర్ అండ్ ఛైర్మెన్ స్వర్ణ లత వివరించారు ఈ అవకాశం ప్రతి నిరుద్యోగ యువత మరియు నిరుద్యోగ మహిళలు మారుమూల గ్రామాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అంతే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు.

# మండల అభివృద్ధి కి అందరు కృషి చేయాలి

**ఎంపీపీ నాగప్ప**


**తుగ్గలి నవంబర్ 13సూర్య న్యూస్** మండలం లోని వివిధ గ్రామాలలో అభివృద్ధి కు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిగా సహకారం అందించాలని తుగ్గలి మండల



పరిషత్ అధ్యక్షులు అద్దంకి ఎర్ర నాగప్ప కోరారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలి ఎంపీడీఓ కార్యాలయం లో మండల సర్వ సభ్య సమావేశం జరిగింది.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ క్రింద వచ్చిన నిధులను అన్ని గ్రామాలలో అభివృద్ధి కు ఖర్చు పెడతామన్నారు.అందుకు ప్రజా ప్రతినిధులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ పులికొండ నాయక్,ఎంపీడీఓ విశ్వ మోహన్,డిప్యూటీ తహసీల్దార్ నాగరాజు,వైద్యాధికారి ప్రవీణ్ కుమార్,పశు వైద్య అధికారి ప్రణిత,ఏఓ పవన్ కుమార్,విద్యుత్ ఏఈ మహేశ్వర్ రెడ్డి,ఏంఈఓ రామా వెంకటేశ్వర్లు గౌడ్,ఏపిఓ హేమ చంద్ర,సర్పంచ్లు,ఎంపీటీసీ లు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అన్నదేవరపేట గ్రామంలో టిడిపి సభ్యత్వాలు సేకరణ

**తాళ్ళపూడి నవంబర్ 13 సూర్య న్యూస్ :** మండలంలో ఉన్న అన్నదేవరపేట గ్రామంలో అన్నదేవర పేట సభ్యత్వాలు సేకరించటంలో కీలక పాత్ర పోషిస్తున్నబీసీ సోదరుడు రమణ



పేరూరి మరియు కోడమంచిలి జాన్ బాబు వాళ్ళు గ్రామంలో ముందుండి టీడీపీ సభ్యత్వాలు చెయ్యించటంలో ముందుంటారు రమణ పేరూరి బీసీ కాలనీలో బీసీ కాలనీ యువనాయకుడు దగ్గర ఉండి పార్టీ సభ్యత్వాలు చేయిస్తూ పార్టీ కష్ట కాలంలోనే కాదు ఇప్పుడు కూడా అతనే సభ్యత్వాలు చెయ్యించటంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు మరొకరు కోడమంచిలి జాన్ బాబు అరుందతి పేట నుండి కీలక పాత్ర పోషిస్తూ పార్టీకి నిరంతరం సేవ చెయ్యటమే కాదు రాబోయే రోజుల్లో ఒక ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవ చెయ్యాలనే ఒక గొప్ప సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.కనుక ఇలాంటి నిజమైన కార్యకర్తలకు అండగా నిలబడితే పార్టీని వారే కంటికి రెప్పల కాదుతూ పార్టీని ఎల్లప్పుడూ విజయం వైపు నడిపిస్తారు ఇలాంటి నిజమైన కార్యకర్తలకు అండగా నిలబడితే పార్టీని వారే కంటికి రెప్పల కాదుతూ పార్టీని ఎల్లప్పుడూ విజయం వైపు నడిపిస్తారు అని యువగళం నాయకులు కాకర్ల సత్యంద్ర ప్రసాద్ తెలిపారు.

# ర్యాలీ రోడ్డు మార్గంలో పొంచి ఉన్న ప్రమాదం.!

## ప్రమాదం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలి







**ఆత్రేయపురం నవంబర్13 సూర్య న్యూస్:** ఊబలంక నుండి ర్యాలీ వైపు వెళ్లే రోడ్డు ప్రమాదకరంగా మారింది. తనేలు దుర్గమ్మ గుడి వద్ద పెద్ద కాలవ నుండి పంటచేలుకు నీరు వెళ్లే కల్వర్టు గత వర్షాలు కారణంగా 30 అడుగుల మేర లోతుకు కృంగిపోయింది. ఈ రహదారిపై నిత్యం వాహనాలు ప్రముఖ పుణ్యక్షేత్రమైన ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి వేలాది భక్తులు వెళుతూ ఉంటారు. అలాగే మండలంలో మేజర్ పంచాయతీ అయినా ర్యాలీ గ్రామం 20 వేల పైగా జనాభా కలిగి ఉంది. అంకంపాలెం నార్కేడిమిల్లి కట్టుగా ఈ మార్గం నుండి రాకపోకలు సాగిస్తుంటారు. ఇప్పుడు ప్రజలకు భక్తులకు కల్వర్టు గొయ్యతో ప్రమాదకరంగా మారింది. ఈ సమస్య రైతులు గ్రామస్తులు అధికారులకు తెలియపరిచిన, రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని వాహన చోదకులు ప్రజలు భక్తులు భయాందోళన గురవుతున్నారు. మరిన్ని ప్రమాదాలకు అవకాశం ఉందని వాపోతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని వారంతా కోరుతున్నారు.

### కొత్త ట్రెండు గురు ప్రభుత్వ పథకాల పేరుతో

# సైబర్ నేరగాళ్లు

**మోసగాళ్ల నుంచి వచ్చే మెసేజ్లకు, ఫోన్ కాల్స్ కు స్పందించవద్దు**

**అత్యాశలకు పోయి డబ్బులు పోగొట్టుకోవద్దు తస్మాత్:ఎస్పీ డి. నరసింహ కిషోర్**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 13సూర్య న్యూస్:** సైబర్ నేరగాళ్ల ఆగడాలు ఏమాత్రం తగ్గడం లేదు. సాధారణ ప్రజల నుంచి అధికారుల వరకు ఎవరినీ



వదిలిపెట్టడం లేదు. తాజాగా ప్రభుత్వ పథకాల పేరుతో సైబర్ నేరగాళ్లు ఫోన్లు చేసి డబ్బులు ఆశ చూపి, తాము అమరావతి నుంచి కాల్ చేస్తున్నామని నమ్మించి బ్యాంకు ఖాతాలోని డబ్బులు మొత్తం కాజేస్తున్నారు.తస్మాత్ జాగ్రత్త.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పెరుగుతున్న ఈ సైబరు యుగంలో సైబర్ నేరాలపై అవగాహన ముఖ్యమని అన్నారు. వ్యక్తిగత గోప్య సమాచారం, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు వంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికి షేర్ చేయడం గాని, సైబర్ నేరగాళ్ల నుంచి వచ్చే కాల్స్ కు గాని, మెసేజ్లకు గాని స్పందించరాదని, అపరిచిత వ్యక్తులను నమ్మి ఆన్లైన్లో డబ్బులు పంపించడం చెయ్యరాదని హెచ్చరించారు.ప్రతి ఒక్కరు తమ యొక్క వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచినప్పుడు మాత్రమే, సైబరు దాడులు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని సూచించారు.

### ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు

# అవగాహన సదస్సు





**దుత్తలూరు నవంబర్ 13 సూర్య న్యూస్** మండల పరిధిలోని బైరవరం గ్రామంలో ప్రత్యామ్నాయ పంటలపై బుధవారం అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుత్తలూరు మండల వ్యవసాయ అధికారి ఎన్ వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ, పొగాకు పంటకు ప్రత్యామ్నాయ సెనగ మరియు జొన్న, మినుము పంటలను సాగు చేయాలని ఈ సందర్భంగా మండలంలోని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుస్మిత, విఏఏఎస్ దినేష్, మణికంఠ, రైతులు పాల్గొన్నారు .

# ఎస్ ఆర్ ఐ టి కళాశాలలో గ్రూప్ డిస్కషన్



**ప్రొద్దుటూరు నవంబర్ 13 సూర్య న్యూస్** స్థానిక రూరల్ పరిధిలో సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారంమేనేజ్మెంట్ క్లబ్ అధ్వర్యంలో సోషల్ మీడియా ఎఫెక్ట్స్ ఆన్ యూత్ అనే అంశంపై ఎంబిఏ విద్యార్థులకు గ్రూప్ డిస్కషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి, ఎంబిఏ హెచ్ఓడి షబనాబీ, అసిస్టెంట్ ప్రొఫెసర్ నవాజ్ లు గ్రూప్ డిస్కషన్ వలన కమ్యూనికేషన్ స్కిల్స్, నెట్ వర్క్, నాలెడ్జ్ షేర్ జరిగి భవిష్యత్తులో విద్యార్థులకు ప్రయోజనకరమని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

### దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో

# అన్నదాన కార్యక్రమం

**కొవ్వూరు నవంబర్ 13 సూర్య న్యూస్ :** దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో దేవరపల్లి జైకిసాన్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం దేవరపల్లి గ్రామం కొడమంచిలి కడెలియ జ్ఞాపకర్థముగ వారి కుటుంబ సభ్యులు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో R. M. P డాక్టర్



వెంకటేశ్వరావు కుటుంబ సభ్యులు, కొడమంచిలి కడెలియ గారి కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు మెరుపో వెంకట్రావు, దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ టీమ్ సభ్యులు ప్రత్తిపాటి అబెద్నెగో, ప్రభాస్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేత

**గుంతకల్లు నవంబర్ 13 సూర్య న్యూస్ :** పట్టణంలోని తిలక్ నగర్ శ్రీ పొట్టి శ్రీరాములు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు బుధవారం స్థానిక ఐసిఐ డాక్టర్ పత్తి హిమబిందు బహుమతులు అందజేశారు.





బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసిఐ గుంతకల్లు క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుల గురించి వివరించారు. కార్యక్రమంలో కార్యదర్శి కే. సురేష్, కోశాధికారి ప్రశాంతి, సభ్యులు



రాంబాబు, 15వ వార్డు కౌన్సిలర్ ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాశీనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ హెచ్ జి సంఘాల అప్డేషన్ ని తనిఖీ చేసిన అధికారులు

**గుత్తి నవంబర్ 13 సూర్య న్యూస్:** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జ్యోతి బుధవారం గుత్తి మునిసిపాలిటీ యందు సి.పి.ఐ కాలనీ లో ఎస్ హెచ్ జి ప్రొఫైలింగ్ డేటా అప్డేషన్ ను తనిఖీ చేశారు. ఈ




సందర్భంగా వారు మెప్మా టి.యం.సి , సి.ఓ లకు ఆదేశాలు గా ప్రతి రోజు 2 సంఘాల సమాచారం ఆన్లైన్ చేయించాలని డేటా ప్యూరిఫికేషన్ ను ఇచ్చిన షెడ్యూల్ యందు పూర్తి చేయించాలని తెలిపారు. ప్రొఫైలింగ్ డేటాను చేస్తున్న ఆర్.పి లు మరియు సంఘం సభ్యులు షెడ్యూలు తేదీ యందు సభ్యులందరూ హాజరై సంబంధిత డాక్యుమెంట్లన్నీ సిద్ధంగా ఉంచుకుని నిర్ణీత సమయంలో సభ్యులందరి లైవ్ ఫోటో, వ్యాపార సంబంధిత ఫొటోలతో , ఆధార్, రేషన్, గ్యాస్ బుక్, పాన్ కార్డు , ఓటిపి కోసం మొబైల్ ను తమ వెంట చెచ్చుకునేలే ఒక రోజు ముందు సంఘం సభ్యులకు తెలియజేసి సర్వే ను పూర్తి చేయాలని జ్యోతి, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్, అనంతపురం వారు మెప్మా అధికారులకు, సిబ్బందికి, ఆర్.పి లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెప్మా అధికారి భవాని, టి.యం.సి శ్రీనివాసరెడ్డి , సి.ఓ లు చంద్ర శేఖర్, సురేఖ, మెప్మా సిబ్బంది, ఆర్.పి లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఉప్పర సగర కళ్యాణ మంటపం నిర్మాణానికి ఎంపీ నిధుల నుంచి 80 లక్షలు

**ఉప్పర కులస్థులకు పోజిషన్,బౌండరి ధృవ పత్రం అందించిన ఎంపి బి.కే...అన్ని కులాలకు న్యాయం చేస్తాం నేను బీసీ బిడ్డనే**

**మంచి చేసే వారిని ఆశీర్వదించండి: హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె పార్థసారథి**

**సోమందేపల్లి నవంబర్ 13 సుర్య న్యూస్** మండల కేంద్రంలోని అక్కమ్మ గారి కొండ వద్ద నూతనంగా నిర్మించనున్న ఉప్పర సగర సంఘం కళ్యాణ మంటపం ప్రాంగణాన్ని పరిశీలించిన బి.కె పార్థసారథి, ఉప్పర సగర కళ్యాణ మండపం నిర్మాణానికి ఉప్పర కులస్థులకు పోజిషన్,బౌండరి ధృవ పత్రం అందించిన ఎంపి బి.కే పార్థసారథి,ఈ సందర్భంగా ఎంపీ బి.కె పార్థసారథి, మాట్లాడుతూ అభివృద్ధి అంటే చెప్పడం కాదు, చేతల్లో చేసి చూపిస్తామన్నారు. ఉప్పర సగర కళ్యాణ మండపానికి 80 లక్షలు,ఎన్నికల హమీల ప్రకారం ఇచ్చిన మాట ఖచ్చితంగ నిలబెట్టు కుంటున్నామని, నేను కూడా బీసీ బిడ్డ నే అని ఎంపీ బీకే పార్థసారథి అన్నారు.బోయ, బలిజ, వడ్డెర్లు, ముస్లీం మైనారిటీలు ఇలా ప్రతి కులస్థులకు న్యాయం చేస్తామని తెలిపారు. త్వరలో ఉప్పర సగర కళ్యాణ మండపంకు భూమి పూజ చేస్తామని అన్నారు. ఇవన్నీ కళ్ళకు కనపడని వారికి కనిపించేలా





ఫోటోలు తీయండని పత్రికా విలేకరులతో ఎంపీ. బి.కె పార్థసారథి, అన్నారు. మంచి చేసే వారిని ఆశీర్వదించండి అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథికు, సగర సంఘం కమిటీ నాయకులు, ఉప్పర సగర కులస్తులు, ఈ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పర సగర సంఘం అధ్యక్షులు రామచంద్రప్ప, బోరు గోపాల్, బాబయ్య, అంజనప్ప, నల్లప్ప, సగర సంఘం కమిటీ సభ్యులు, సగర ఉప్పర కులస్తులు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### పత్తికొండ నుండి తుగ్గలి మీదగా

# గుంతకల్ కు బస్సు నడపాలి

**ఎంపీపీ కి అర్జీ ఇచ్చిన సిపిఎం**

**తుగ్గలి నవంబర్ 13 సూర్య న్యూస్** పత్తికొండ నుండి తుగ్గలి మీదగా గుంతకల్ కు ఆర్టిసి బస్సును నడపాలని సిపిఎం ఆధ్వర్యంలో తుగ్గలి ఎంపీపీ అద్దంకి ఎర్ర నాగప్ప కు బుధవారం అర్జీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ అధ్యక్షులు శ్రీరాములు,రైతు సంఘము నాయకులు రాంపల్లి శ్రీనివాసులు మాటట్లాడుతూ మండల కేంద్రమైన తుగ్గలి నుండి గుంతకల్ కు




పోవాలంటే ప్రజలు,విద్యార్థులు చాలా ఇబ్బందులు ఏదురుకొంటున్నారన్నారు.చాలా మంది విద్యా ర్థులు గుంతకల్ లో చదవడం జరుగుతుందన్నారు. ఆర్టిసి బస్సు లేకపోవడం తో ఆటో లలో పోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ఆర్టి సి డిపో మేనేజర్ వాటాన్నాటిని దృష్టిలో పెట్టుకొని పత్తికొండ నుండి తుగ్గలి మీదగా గుంతకల్ కు బస్సును నడపాలని వారు కోరారు. ఇచ్చిన అర్జీని ఆర్టి సి చైర్మన్, ఆర్ఎం కు లిఖిత పూర్వకంగా పంపుతామని ఎంపీపీ తెలిపారు.

### రమణయ్య నాయుడు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన

# మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి






**దగదర్తి నవంబర్ 13 సూర్య న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరి రమణయ్య నాయుడు మరణించినందున దగదర్తి లోని వారి నివాసమునకు వెళ్లి వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కావలి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ సభకు హాజరైన

# జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు

**కలవ చర్ల గ్రామ సభలో 15 అర్జీలు స్వీకరణ**

**తూర్పుగోదావరి/ రాజానగరం నవంబర్ 13 సూర్య న్యూస్:** కలవ చర్ల గ్రామ సభకు హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, గ్రామ సభలో ఆర్ వో ఆర్ నిమిత్తం నాలుగు అర్జీలు , భూముల సర్వే కోసం 11 మంది అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు. వొచ్చిన అర్జిలలో కొన్ని సహసం బంధం సవరణ కొరకు (ఆర్ వో ఆర్) గ్రామానికి చెందిన చప్పిడి భవానీ సర్వే నెంబర్ 575 /2 ను సర్వే నెంబర్ 576 , 575 గా మార్పు కొసం కోరుతూ అర్జీ





అందచేశారు. గ్రామానికి చెందిన ఆదం శ్రీహరి కి చెందిన సర్వే నెంబర్ 494 / ఏ71 లో ఉన్న 50 సెంట్ల భూమి విస్తీర్ణం కొలతలు 49 సెంట్ల గా ఉందనీ, సరి చేయవలసి నదిగా కోరియున్నారు. ఈ గ్రామ సభలో రాజనగరం తాసిల్దారు లావణ్య, రెవిన్యూ సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్, కళాశాలలో జాబ్ మేళా


**రాయదుర్గం నవంబర్ 13 సూర్య న్యూస్** స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల బుధవారం ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు సీడ్ ఆప్ చైర్ పర్సన్ దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. అన్నారు జాబ్ మేళా లో హెచ్డిఎఫ్సి లైఫ్ , ఐ ఐ ఎఫ్ ఎల్ , వినూత్న ఫర్టిలైజర్, భూమిక కూటమి మొత్తం 4 కంపెనీలు పాల్గొన్నారు. జాబ్ మేళాకి 60 మంది




అభ్యర్థులు హాజరుగాక అందులో 32 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాసులు, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ వి ప్రతాప్ రెడ్డి , సీడ్ ఆప్ జేడీఎం, మెకానికల్ హెచ్ ఓ డి సోమ్లా నాయక్. కంపెనీ ప్రతినిధులు , ఏపీ ఎస్ ఎస్ డి సి ప్లేస్మెంట్ ఆఫీసర్ మహేష్, కోఆర్డినేటర్ రాము,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలు అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం

**హాలహర్వి నవంబర్ 13 సూర్య న్యూస్:** గ్రామాలు అభివృద్ధి టీడీపీ తోనే సాధ్యంమని మండల కన్వీనర్ బేవినహల్ సుధాకర్,హాలహర్వి క్లస్టర్ ఇంచార్జ్,బాపురం ఎంపిటిసి



సభ్యులు ప్రహ్లాద్ రెడ్డి అన్నారు.బుధవారం హాలహర్వి మండలం బాపురం,పచ్చారపల్లి గ్రామం నందు మండల కన్వీనర్ బేవినహల్ సుధాకర్,హాలహర్వి మండల క్లస్టర్ ఇంచార్జ్,బాపురం ఎంపిటిసి సభ్యులు ప్రహ్లాద్ రెడ్డి,టీడీపీ నాయకులు,మాజీ ఎంపిటిసి ఉమాకాంత్ స్వామి,ఆలూరు తాలూకా టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి పచ్చారపల్లి జనార్ధన.బాపురం ,పచ్చారపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్లు వేయడానికి భూమి పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో బాపురం నాయకులు గుండయ్య స్వామి, పంపన్న గౌడ్, తిమ్మారెడ్డి ,వినయ్, దొమ్మూర్ హనుమంతప్ప, వీరేష్, శ్రీ రామ్ ,పచ్చారపల్లి నాయకులు నరసప్ప, యల్లారెడ్డి, గుండయ్య, దుర్గప్ప ,వంద్రప్ప ,మంజునాథ్ గౌడ్ , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెల్లంపల్లి గురించి మాట్లాడే అర్హత వైసిపి నుంచి వీడిన కార్పొరేటర్లకు లేదు

**ఫ్యాన్ గుర్తుపై గెలిచినా కార్పొరేటర్ పదవికి రాజీనామా చేసి మాట్లాడండి-వైకాపా కార్పొరేటర్లు**

**విజయవాడ నవంబర్ 13 సూర్య న్యూస్** స్థానిక బ్రాహ్మణ వీధిలో గల పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బుధవారం పశ్చిమ నియోజకవర్గ వైకాపా కార్పొరేటర్లు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు మండేపూడి చటర్జీ,పడిగిపాటి చైతన్య రెడ్డి,ఎండి ఇర్ఫాన్, శీరంశెట్టి పూర్ణ,పార్టీ మైనారిటీ నాయకులు హయత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం అంటే మొట్ట మొదటిగా గుర్తుకు వచ్చే వ్యక్తి వెలంపల్లి అని పశ్చిమ నియోజకవర్గానికి అభివృద్ధికి బాటలు వేసింది కూడా ఆయనేఅలాగే నియోజకవర్గం దాదాపుగా 65 శాతం కొండ ప్రాంతం ఈ కొండ ప్రాంతంలో మెట్ల మార్గాలు కాలువలు రిటైనింగ్ వాల్స్ వాటర్ ట్యాంక్ లు నిర్మాణం తదితర ఎన్నో అభివృద్ధి పనులు చేయించిన వ్యక్తి వెలంపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా అనేక వందల మీటర్ల రోడ్లు వందల మీటర్ల సిసి బిటి రోడ్లను వేయించారని అటువంటి అభివృద్ధి రూపకర్త అయిన వెలంపల్లి పై బురద జల్లడం సబబు కాదు సుజనా చౌదరి 5 నెలల పరిపాలన వెలంపల్లి శ్రీనివాస్ మొదటి 5 నెలల పరిపాలన పై బహిరంగ చర్చకు వైసిపి కార్పొరేటర్లగా మేము సిద్ధంగా ఉన్నాం వెలంపల్లి హయాంలో మీ మీ డివిజన్ లో ఏమాత్రం అభివృద్ధి జరిగిందో డివిజన్ ప్రజానీకం అందరికి తెలుసు వాటి లెక్కలు ఎంత మొత్తదులో ఖర్చు చేసారో




అవ్వన్నీ కార్పొరేషన్ కార్యాలయంలో లెక్కలు ఉంటాయి తేల్చుకుందాం రండి వెలంపల్లి నాయకత్వంలో డివిజన్ అభివృద్ధికి ఎన్ని పనులు చేయించుకున్నారో బహిరంగపరచండి స్టేడియం నిర్మాణాన్ని అడ్డుకున్నది నాటి మీ కూటమి నాయకులూ కాదా వెలంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మీ మీ డివిజన్ లలో ఎంత మందికి విరాళాలు ఇప్పించారో మీ నోటితోనే మీరే నిజం చెప్పండి మీ డివిజన్ లలో వేసిన రోడ్లు వెలంపల్లి హయాంలో వేసినవి కాదా బహిరంగపరచాలని కోరుతున్నాము అసలు వెలంపల్లి ప్రెస్ మీట్ లో ప్రశ్నించింది ఏమిటిసుజనా చౌదరి వారాల అబ్బాయి లాగా వారానికి ఒక్కాసారి వస్తున్నాడనిఅదికూడా కూటమి నాయకులే ప్రచారం చేస్తున్నారన్నారు.నిజంగా ఈ అయిదు నెలల కాలంలో సుజనా చౌదరి చేసిన అభివృద్ధి ఏమిటో బహిరంగపరచాలి.53వ డివిజన్ కి వెస్ట్ వ్యక్తి అడ్డురి శ్రీరామ్ అన్ని డివిజన్ ప్రజలు మూడు సార్లు తేట తెల్లం చేసారు అటువంటి వెస్ట్ వ్యక్తి మాటలు చూస్తుంటే హాస్యాస్పదంగా ఉంది.భారతీయ జనతా పార్టీ లో ఉండి పుష్కరాల సమయంలో చంద్రబాబు దేవాలయాలను కూల్చేస్తే మొద్దు నిద్రపోయిన వ్యక్తి శ్రీరామ్ కాదా ఇటువంటి శ్రీరామ్ కూడా రాష్ట్రం లో ఎన్నో దేవాలయాలను అభివృద్ధి చేసిన ధార్మికవేత్త వెలంపల్లి పై బురద జల్లడం ఎంత వరకు సబబు ఇప్పటికైనా వైసిపి నుంచి వీడి వెళ్లిన కార్పొరేటర్లు వాస్తవాలు మాట్లాడాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఎవరివల్ల తమ తమ డివిజన్లు అభివృద్ధి జరిగాయో గుండె మీద చేయి వేసి చెప్పాలన్నారు.మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటె గనక వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాతో వెలంపల్లి శ్రీనన్న కృషితో గెలిచిన మీరు మీ కార్పొరేటర్ పదవులకు రాజీనామా చేసి మాట్లాడండిమా అందరి మాట ఒక్కటే నియోజకవర్గ అభివృద్ధి అంటే వెలంపల్లి.వెలంపల్లి వల్లే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా సాగాయి అని కార్పొరేటర్లు తెలియజేశారు.

### సర్పంచుల సమస్యలపై గళమెత్తిన బిర్రు ప్రతాపరెడ్డికి

# ధన్యవాదాలు తెలిపిన ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్

**హొళగుంద నవంబర్ 13 సూర్య న్యూస్:** రాష్ట్రంలో సర్పంచుల సమస్యలపై గళమెత్తిన పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డికి ఎండి హళ్లి సర్పంచ్,సర్పంచ్ ల సంఘం డివిజన్ అధ్యక్షుడు సుధాకర్ ధన్యవాదాలు తెలిపారు. కర్నూలుకు వచ్చిన ఆయనను సర్పంచ్ సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఇటీవల ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గారితో సమావేశామైన పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి బిర్రు



ప్రతాపరెడ్డి రాష్ట్రంలో సర్పంచ్ లు పడుతున్న కష్టాలను చెప్పి, గత ప్రభుత్వం దారి మళ్లించిన నిధులను తిరిగి సర్పంచ్ ల ఖాతాల్లో వేయాలి అని, గ్రామంలో సభ కు చైర్మన్ సర్పంచ్ తప్పకుండ ఉండాలని, సర్పంచ్ లు లేకుండా మీటింగ్ జరుపరాదు అని అన్నారు, సర్పంచ్ ల గౌరవ వేతనం పెంచాలి అని తదితర విషయాలను చెప్పి సర్పంచ్ ల కోసం అనుక్షణం పోరాడుతున్న పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి కి సర్పంచ్ ల సంఘం డివిజన్ అధ్యక్షుడు సుధాకర్ కర్నూల్ లో కలిసి ధన్యవాదములు తెలియజేశారు.

### బూదిలి హైస్కూల్ కు గతంలో ఉన్న శ్రీశైల నిడిమామిడి జగద్గురు

# హై స్కూల్ గా పేరు కొనసాగింపు

**గోరంట్ల నవంబర్13 సూర్య న్యూస్** మండలంలోని బూదిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరును గతంలో మాదిరిగానే శ్రీశైల నిడిమామిడి జగద్గురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గా పేరు మార్చినట్లు ఇకనుండి ఇలాగే రికార్డులలో నమోదు తో పాటు పిలవాలని శ్రీ సత్య సాయి జిల్లా అధికారి ఆదేశాల మేరకు మండల విద్యాధికారులు జాను రెడ్డప్ప మరియు గోపాల్ లు బుధవారం పాఠశాల ప్రధానోపా ధ్యాయులకు ఉత్తర్వుల కాపీని అందజేశారు.



అయితే గతంలో దాతలు మరియు సేవా ట్రస్ట్ సేవల మేరకు శ్రీశైల నిడిమామిడి జగద్గురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా ఉన్న సందర్భంలో ఇటీవల కొన్ని సంవత్సరాలుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా రికార్డులలో మార్పు చేయడంతో గ్రామస్తులతోపాటు బసవేశ్వర కులస్తులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరియు మంత్రి సవిత, ఎంపీ బీకే పార్థసారథి ల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు విద్యాశాఖ అధికారులకు జరిగిన విషయాలపై తెలపడంతో గతంలో మాదిరిగానే శ్రీశైల నిడిమామిడి జగద్గురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూదిలిగా మార్పు చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.దీంతో బసవేశ్వర కులస్తులు హర్షం వ్యక్తం చేశారు, అలాగే గ్రామస్తులు, విద్యార్థులు , ఉపాధ్యాయులు గతంలో మాదిరిగానే పేరును మార్పు చేస్తూ పిలవాలని, వాడుకలోకి తీసుకురావాలని కోరారు.

# మున్సిపాలిటీ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు

**మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున**

**ప్రొద్దుటూరు నవంబర్ 13 సూర్య న్యూస్** స్థానిక మున్సిపాలిటి స్థలాలు ఎవరైనా ఆక్రమించి ఉంటే వెంటనే తొలగిస్తామని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు.బుధవారం కమిషనర్ చాంబర్లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడైనా మున్సిపాలిటీ స్థలాలు ఆక్రమణ జరిగి ఉంటే వెంటనేతొలగించాలన్నారు. తాత్కాలిక మార్కెట్ వద్ద పెద్దమ్మ గుడి వద్ద ఆక్రమణ గురైన మున్సిపాలిటీ స్థలంలో నిర్మించి ఉన్న రూములను హైకోర్టు ఆదేశాల మేరకు బుధవారం తొలగించామని తెలిపారు. బకాయిలు ఉన్న ఇంటి పన్ను, నీటి పన్ను లను వెంటనే చెల్లించాలని



ప్రజలను కోరారు.మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని కమీషనర్ మల్లికార్జున పిలుపునిచ్చారు. మున్సిపాలికి సంబంధించి పెండింగ్ లో ఉన్న బకాయిలన్నింటిని వెంటనే ప్రజలు చెల్లించాలన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

### సూపర్ సిక్స్ పథకాలను

# వెంటనే అమలు చేయాలి

**- సిపిఎం మహిళా బృందం డిమాండ్**

**కర్నూలు బ్యూరో నవంబర్ 13 సూర్య న్యూస్:** 2024 వ సంవత్సరంలో కూటమి ఆధ్వర్యంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం కేంద్రంలోని సిపిఎం మహిళా బృందం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మహిళా బృందం నాయకురాలు శేఖన్బీ, గౌసియా బి ,రాధమ్మ తదితరులు




మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ఆధ్వర్యంలో ఏర్పడిన తెదేపా జనసేన బిజెపి ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను, మరియు పెంచిన విద్యుత్ చార్జీల ను రద్దు చేయాలని, ఉచిత ఇసుక పథకాన్ని వెంటనే అమలు చేయాలని అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్న నిత్యావసర ధరలను నియంత్రించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి సూపర్ సిక్స్ పథకాలతో పాటు మరికొన్ని అభివృద్ధి పనులను వెంటనే చేపట్టి ప్రజలకు అన్నీ పథకాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తాలూకా కార్యదర్శి నారాయణస్వామి, మహిళా కార్యకర్తలు నాయకురాలు, సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజానగరం నియోజవర్గంలో ఆవ భూముల స్కాం పై


# సిఐడి దర్యాప్తు జరిపించాలి!


**ప్రభుత్వ ధనాన్ని లూటీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి**

**వైసీపీ ప్రభుత్వంలో అన్యాయానికి గురైన ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు న్యాయం చేయాలి**

**అసెంబ్లీలో రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ**

**తూర్పుగోదావరి/ రాజానగరం నవంబర్ 13 సూర్య న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన తూర్పుగోదావరి జిల్లా రాజనగరం నియోజకవర్గం కోరుకొండ మండలంలోని ఆవ భూముల కుంభకోణంపై సిఐడితో దర్యాప్తు చేయించాలని రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడారు. పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో గత వైసిపి ప్రభుత్వం చేసిన అవినీతిని భారీ కుంభకోణాన్ని ప్రభుత్వం దృష్టికి మరో మారు తీసుకువచ్చారు. సుమారు 596 ఎకరాల ఆవ భూములను పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో అప్పటి ప్రభుత్వం సేకరించిందన్నారు. మానవ నివాసానికి ఏమాత్రం యోగ్యంగా లేని కనీసం ఎకరం 10 లక్షలు కూడా చేయని భూములను 45 లక్షల రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన విషయాన్ని ఉద్ఘాటించారు. మొత్తం 596 ఎకరాల గాను 384 ఎకరాలకు ప్రభుత్వం ఎకరం 45 లక్షలు చొప్పున చెల్లింపులు కూడా చేసిందన్నారు. కోట్లాది రూపాయలను ఆవ భూముల






పేరుతో అప్పటి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వంలోని పెద్దలు దోచుకున్నారని వివరించారు. ఈ ఆవ భూముల కుంభకోణంపై ప్రభుత్వం సిఐడితో విచారణ చేయించాలని ఎవరైతే అవినీతికి పాల్పడ్డారు వారందరి పైన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి శిక్షించాలని పేర్కొన్నారు . అలాగే గత వైసిపి ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు అయితే ఇచ్చింది గాని అవి ఎక్కడ ఉన్నాయో ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులు ఇల్లు ఎక్కడ కట్టుకోవాలో తెలియక అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. అటువంటి లబ్ధిదారులందరికీ న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. టిడిపి జనసేన బిజెపి కూటమికి చెందిన సానుభూతిపరులకు ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా వైసిపి నాయకులు తీవ్రంగా ఇబ్బందులకు గురి చేశారన్నారు. వారందరికీ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆవ భూముల కుంభకోణంపై జనసేన నాయకుడు అడపా శ్రీనివాసు పోరాటం చేస్తే అక్రమ కేసులు బనాయించి రౌడీషీట్ తెరిచారన్నారు. వీటన్నింటి పైన ప్రభుత్వం సమగ్రంగా సిఐడి సంస్థతో విచారణ చేయించి.. ప్రజాధనాన్ని లూటీ చేసిన వారిని న్యాయస్థానాల్లో నిలబెట్టాలని కోరారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాటలతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఏకీభవించారు. ఆవ భూముల గురించి తాను రాజమహేంద్రవరం వచ్చినప్పుడు తనపై కూడా కేసులు పెట్టారని గుర్తు చేసుకున్నారు.

సూర్య



# వైద్యులపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్

**క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం ఆసుపత్రులకు అనుమతులు ఉండాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ పై ఐ.యం.ఎ సభ్యులతో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ సమావేశం**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 13 సూర్య న్యూస్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ పై జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అధ్యక్షతన



జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ విద్యా చందన పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఆసుపత్రిలో రోగుల హక్కులు మరియు వారికి అందుతున్న వైద్య సదుపాయాలు అక్కడ పనిచేస్తున్న డాక్టర్ల ,సిబ్బంది యొక్క అర్హతను ఆసుపత్రికి వచ్చే రోగులకు తెలిసేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, అలాగే అర్హతకు మించి వైద్యం చేస్తున్న వారిపై క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆసుపత్రులలో పనిచేసే వైద్యులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ రహదారులపై జరుగుతున్న ప్రమాదాల్లో క్షతగాత్రులకు తక్షణ వైద్యం అందించేందుకు దగ్గరలో ఉన్న ఆస్పత్రులకు తరలించి తక్షణ చికిత్స అందేందుకు జియో ట్యాగింగ్ చేయాలని, ప్రమాదకరంగా ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఆసుపత్రిలో మరియు రక్త పరీక్ష కేంద్రాల్లో పరీక్షల యొక్క ధరల పట్టికను ప్రజలకు తెలిసేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఐ.ఎం.ఎ అధ్యక్షులు అరికల భాస్కర్ మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం అనుమతులు లేని ఆసుపత్రులను ,క్లినిక్ లాబ్లను సీజ్. చేసి ,నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసమావేశంలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ సభ్యులు డా. మధువరన్, డిప్యూటీ డెమో ఫైజ్ మొహియుద్దీన్, ఉమా మహేశ్వరీ, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# దళారుల చేతిలో మోసపోతున్న రైతు

**కొనుగోలు కేంద్రాల వద్ద కనీసం కనపడని సౌకర్యాలు**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 13 సూర్య న్యూస్** తేమ పేరుతో ప్రత్తి ధర తగ్గింపు కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో చేస్తున్న జాప్యం అన్నదాతకు శాపంగా మారి ప్రత్తి






కొనుగోలు వ్యాపారులకు వరంగా మారుతున్నది పత్తి సేకరణ వద్ద కమీషన్ ఏజెంట్లు, చిల్లరకాంటా వ్యాపారులు..మిల్లుల్లో యజమాన్యం అందరూ కలిసి రైతుల వద్ద పత్తిలో తేమ ఆధారంగా ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నారు అధికారులు పట్టించుకోకపోవడంతో నాణ్యత ఉన్నా వ్యాపారులు మాత్రం ధర తక్కువకే కొనుగోలు చేస్తున్నారు. మిల్లుల్లో యజమానులు, బయట మధ్యవర్తులు మంచి పత్తికి కూడా సవాలక్ష వంకలు పెట్టి ధర తగ్గించి కొంటున్నారు. వాస్తవానికి 8శాతం తేమ ఉంటే ఒక్కో శాతానికి రూ.75 తక్కువగా కొనుగోలు చేయాలన్న నిబంధన లు ఉన్నాయి. ప్రైవేటు మిల్లుల్లో యాజమాన్యాలు ఏజెంట్లు, మధ్యవర్తులు తక్కువ ధరకే డబ్బు చేతిలో పెడుతున్నారు. దీంతో ఒక్కో రైతు రూ.1000 నుంచి రూ.2000 వరకు ధరలో నష్టపోతున్నారు. ఎలక్ట్రానిక్ కాంటాలు, తేమ శాతాన్ని సూచించే యంత్రాలపై అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో అటు మిల్లుల్లో, ఇటు చిల్లర కాంటాల వ్యాపారులు రైతులను దోచుకుంటున్నారు. ఒక్కో చోట నాణ్యతాప్రమాణాలు బాగానే ఉన్నా.. తేమ యంత్రాల్లో మాయాజాలంతో రైతన్న నెత్తిన టోపీ పెడుతున్నారు. వాహనాల డ్రైవర్లకు కమీషన్లు ముట్టజెప్పి రైతులు తెచ్చిన పత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. సంబంధితఅధికారులు ఈ సమస్య ను గుర్తించండి రైతు రాజు అంటారు అంగడిలో మాత్రం బికారిని చేస్తున్నారు.

# ఎస్సీ ఎస్టీల్లో సామాజిక చైతన్యం కొరకు పోరాటం చేస్తాం..

**యాడికిలో జే ఏ సీ కార్యాలయం ప్రారంభించిన సాకే హరి**

**అనంతపురం :** ఎస్సీ,ఎస్టీలలో సామాజిక చైతన్యం తీసుకొని రావడమే లక్ష్యంగా చేసుకొని ముందుకు పోతామని ఎస్సీ,ఎస్టీ సంఘాల జే ఏ సీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు.బుధవారం యాడికి మండల కేంద్రంలో జే ఏ సీ కార్యాలయాన్ని



ప్రారంభించిన అనంతరం స్థానిక ముఖ్య నాయు కులు పాండు శ్రీరాములు,బండి మహేష్,గడ్డం బద్రి,చుట్ట బాబులతో సాకే హరి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో దళిత,గిరిజనులపై జరుగుతున్న దాడులు, హత్యచారులను అడ్డుకోవడానికి పోరాటలకు సిద్ధం కావలాన్నారు.అలాగే కుల వివక్షత చూపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్నికలప్పుడు ఎస్సీ,ఎస్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ఓటర్లుగా వాడుకొని మోసం చేయడం రాజకీయ పార్టీల వారికి పరి పాటిగా మారిందని వాపోయారు. మహిళలపై జరుగతున్న దారుణాలు మరీ ఘోరమని ఎంత కాలం భరిస్తూ బతకాలనీ ప్రశ్నించారు. కంప్యూటర్,హైటేక్ కాలంలో దళిత,గిరిజనులను గుడికి బడికి దూరం చేయడం సిగ్గుచేటన్నారు.దళిత,గిరిజనలపై దాడులు పెరగడంతో దిన దిన గండంగా బతకాల్సి వస్తోందని అన్యాయం జరిగిందని పోలీస్ స్టేషన్ కు పోతే కౌంటర్ కేసులు పెడుతున్నారని ఆవేదన చెందారు. దోపిడీ పిడనల నుండి ఎస్సీ,ఎస్టీలను రక్షించు కోవడానికి పోరాడాలన్నారు.అక్రమంలోనే గ్రామ,మండల,నియోజకవర్గం కమిటీ లు ఏర్పారాచాలని సూచించారు. పెద్దవడుగూరు, యాడికి,పెద్ద పప్పూరు కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో మేకల మహేంద్ర, చుట్ట రాజా రామ ప్రసాద్. కుళ్లాయప్ప.రాజా శేఖర్. నాగరాజు. ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉట్ల గ్రామంలో ఘనంగా వన సమారాధన కార్యక్రమం లో పాల్గొన్న...

# విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు

**ఆటపాటలతో అలరించిన మహిళాలు, చిన్నారులు**

**తూర్పుగోదావరి/ గోకవరం నవంబర్ 13 సూర్య న్యూస్:** విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం రంపచోడవరం మండలం ఉట్ల గ్రామంలోని స్వయంబూగా వెలిసిన శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయం వద్ద బుధవారం నిర్వహించిన వన సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, ప్రజలు, అభిమానులు, శ్రేయభిలాషులు, భారీగా తరలివచ్చారు. తొలిత కంబాల శ్రీనివాస రావుకి ఉట్ల స్వరంచ్ ముర్రం లక్ష్మి, గ్రామస్థులు హారతులు పట్టి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. శివాలయంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ఆలయ వద్ద ఉన్న ఉసిరి చెట్టు వద్ద కంబాల శ్రీనివాస రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన పలు ఆట పోటీలను ఆయన ప్రారంభించారు. ఆటల పోటీల్లో మహిళలు, చిన్నారులు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు





అందజేశారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్తీక మాసం యొక్క విశిష్టత, ఉసిరి చెట్టు ప్రాముఖ్యతను గ్రామస్థులకు వివరించారు. ఉసిరికాయని ప్రతి ఒక్కరు భోజనాల్లో అలవాటు చేసుకోవాలని అన్నారు. హైందవ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మన ధర్మం యొక్క ప్రాముఖ్యత, కట్టు, బొట్టు విధానం సాంస్కృతి అలవాట్లు గురించి తెలుసుకోవాల్సిన అవస్యకత ఎంతైనా ఉందన్నారు.తనకు అన్ని మతాలు, కులాలు ఒకటేనని, ఎవరిని కూడా తాను విమర్శించన్నారు. రామసేన సంస్థ ద్వారా కుల మతాలకు అతీతంగా వందలాది సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు.

## పశువుల అక్రమ రవాణాను

# పట్టుకున్న పోలీసులు







**మిర్యాలగూడ టౌన్ నవంబర్ 13 సూర్య న్యూస్** : మిర్యాలగూడలో విజయవాడ హనుమాన్ జంక్షన్ నుండి హైదరాబాద్ కు అక్రమంగా జరుగుతున్న గోవుల రవాణాను నల్గొండ జిల్లా మిర్యాలగూడ పోలీసులు అడ్డుకున్నారు.పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి నిఘా పెట్టి,ఐదు వాహనాల్లో తరలిపోతున్న గోవులను పట్టుకున్నారు. మిర్యాలగూడ మాడు గుల పల్లి ప్రాంతాలలో మొత్తం 5 డీసీఎం వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో ఉన్న సుమారు 200 కు పైగా గోవులను హైదరాబాద్ గోషాలకు తరలించనున్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.కాగా కబేళాలకు అక్రమ గోవులను తరలిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బిజెపి నేతలు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ

# అవార్డు గ్రహీత కు సన్మానం

**గోరంట్ల నవంబర్ 13 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలో గల ఉర్దూ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉర్దూ ఉపాధ్యాయుడు ఫైరోజ్ అహ్మద్ కు జాతీయ విద్యా దినోత్సవం



సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఉర్దూ పాఠశాలలో ప్రధానో పాధ్యాయురాలు పద్మావతి,స్కూల్ కమిటీ చైర్మన్ అయిషా అజంతుల్లా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు తీసుకోవడం ఎంతో సంతోషకరమని ఆయన చేస్తున్న సామాజిక సేవలు స్కూల్ అభివృద్ధి కోసం చేస్తున్న ప్రయత్నాలు, రూట యూనియన్ తరపున జిల్లాలోని అన్ని ఉర్దూ పాఠశాలలు సమస్యలు, ఉర్దూ భాష అభివృద్ధి గురించి ఆయన చేస్తున్న సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు అజంతుల్లా,మాజీ స్కూల్ కమిటీ చైర్మన్మ హబూబ్ బాషా,నబి రసూల్, మసీ ఉల్లా, శివ శంకరయ్య,సాహిత్,హరీఫ్, అలీ, అల్లా బకాష్, రవీంద్ర నాయక్, ప్రతిభా భారతి, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు - మహిళల భద్రత అవేర్నెస్ ప్రోగ్రాం

**మాదకద్రవ్యాల నిర్మూలణ మనందరి బాధ్యత.**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 13 సూర్య న్యూస్** సుజాతనగర్ మండలం మాదకద్రవ్యాల నిర్మూలించడానికి మనమందరం బాధ్యతగా వ్యవహరించాలని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జుబేదా బేగం అన్నారు. బుధవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల గురించి కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అక్కడ నుండి ప్లకార్డులు చేతబూని సుజాతనగర్ ప్రధాన కూడలి వరకు ర్యాలీ చేసి మానవహారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎస్సై జుబేదాబేగం మాట్లాడుతూ బాల్య వివాహం అనేది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు గత దశాబ్దంలో ఈ హానికరమైన పద్ధతిలో స్థిరమైన క్షీణత ఉన్నప్పటికీ, బాల్యవివాహాలు విస్తృతంగా కొనసాగయీ ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఐదుగురు బాలికలలో ఒకరు బాల్యంలో వివాహం జరుగుతూనే ఉన్నాయిబాల్య వివాహాలు ఇంట్లోనే ఉండాలనే ఆలోచనతో ఆడవాళ్ళు చదువుకోనివ్వరు.






కానీ ఆ ఆలోచన మారాలి, ఎందుకంటే స్త్రీలకు మరియు పురుషులకు సమాన హక్కులు ఉన్నాయి బాల్యవివాహం అనేది తరచుగా స్థిరపడిన లింగ అసమానత ఫలితంగా ఉంటుంది.బాల్యవివాహాలు ఆడపిల్లల బాల్యాన్ని దోచుకుని వారి బాగోగులకు ముప్పు తెస్తున్నాయి. 18 ఏళ్లలోపు వివాహం చేసుకున్న బాలికలు గృహ హింసను ఎదుర్కొనే అవకాశం ఉంది మరియు పాఠశాలలో ఉండడానికి తక్కువ అవకాశం ఉంది. వారు తమ పెళ్లికాని తోటివారి కంటే అధ్వాన్నమైన ఆర్థిక మరియు ఆరోగ్య ఫలితాలను కలిగి ఉన్నారు, అవి చివరికి వారి స్వంత పిల్లలకు అందజేయబడతాయి, నాణ్యమైన ఆరోగ్య మరియు విద్య సేవలను అందించే దేశం యొక్క సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయి.చైల్డ్ వధువులు తరచుగా కౌమారదశలో గర్భవతి అవుతారు, గర్భధారణ సమయంలో మరియు ప్రసవ సమయంలో సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఈ అభ్యాసం అమ్మాయిలను కుటుంబం మరియు స్నేహితుల నుండి వేరు చేస్తుంది, వారి మానసిక ఆరోగ్యంపై భారీ నష్టాన్ని కలిగిస్తుంది. మత్తు పదార్థాల వినియోగం వలన విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, డ్రగ్స్, గంజాయి నివారణలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. నిషేధిత మత్తు పదార్థాలైన గంజాయి, కోకయిన్, హెరాయిన్ లాంటి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వివరించారు, చుట్టుపక్కలగాని మీ గ్రామంలో కానీ ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం అంధించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, గంజాయి రహిత ప్రాంతంగా గుర్తింపబడటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అమాయక ప్రజల జోబులకు చిల్లు కొడుతున్న....

# ప్రభుత్వ హాస్పటల్‌లో పనిచేస్తున్న ప్రభుత్వ వైద్య అధికారి

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 13 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో పిల్లల డాక్టర్ రమేష్ అనే వ్యక్తి మోసాల పట్ల ప్రశ్నిస్తున్న సామాన్య ప్రజలు ఇప్పుడు వివరాల్లోకి వెళితే ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పిల్లలు డాక్టర్ రమేష్ అనే వ్యక్తి జగ్గయ్యపేట పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్పటల్ నడుపుతూ అమాయక ప్రజల దగ్గర అందిన వరకు దోచుకుంటున్న వైనం అసలు రమేష్ అనే వ్యక్తి పై ఎందుకు చర్యలు తీసుకోవటం లేదు ప్రైవేట్ రక్త పరీక్ష కేంద్రం తో కుమ్మక్కయి ఆస్పటల్ కీ వచ్చిన అమాయక పసికందులపై లేని టెస్ట్ లు మొత్తం బయట ల్యాబ్ ని పిలిచి టెస్ట్ చేపిస్తున్నట్లు ఆరోపణలు జరుగుతున్నవి స్టేట్ గవర్నమెంట్ మరియు సెంట్రల్ గవర్నమెంట్ కొత్త కొత్త విధంగా మార్పులు తీసుకొని వచ్చి హాస్పిటల్స్ ని డెవలప్మెంట్ చేస్తుంటే గవర్నమెంట్ ఇచ్చే జీతం సరిపోదు అంటూ తన సొంత ఆస్పటల్ నడుపుతూ దోచుకుంటున్న వైనం ప్రభుత్వ ఆసుపత్రిలో కొంతమంది డాక్టర్లు తయారవుతున్నారు.కొన్ని గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న ఇలాంటి డాక్టర్లు ఉండటం చాలా ప్రమాదకరం ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే నీరు పేద కుటుంబాలు ఎన్నో ఇబ్బందులతో అనారోగ్యాలతో బాధపడుతూ రాగా అక్కడ వైద్యం అందించలేని వాళ్లు






ఇక్కడ మాత్రం సొంత ప్రవేట్ ఆస్పటల్ నడుపుతూ. పిల్లల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయటం అనేది కరెక్ట్ కాదు. దీనిని నేను పూర్తిగా కండిస్తున్నా మన ఉన్నత అధికారులైన డిఎంహెచ్వో సువాసిని కి రెండు నెలల క్రితం పూర్తి ఆధారాలతో కంప్లైంట్ పెట్టినా కూడా స్పందించని వైనం రమేష్ మాత్రం ప్రతిరోజు సాయంత్రం రెండు గంటలు మాత్రమే ట్రీట్మెంట్ చేస్తూ లక్షల్లో దోచుకుంటున్నడు.. రెండు గంటలు తర్వాత పిల్లలకు ఏ ఇబ్బంది వచ్చినా ఆయన మాత్రం ఉండరు.బయట ఏ ల్యాబ్ తో కనెక్ట్ పెట్టుకున్నారు%ౌ%అసలు ఆ ల్యాబ్ పేరు ఏంటి? దానికి లైసెన్స్ ఉందా..? పిల్లల ఆస్పటల్ రమేష్ అనే వ్యక్తి దగ్గర ఫీజులు కూడా ఎక్కువే నార్మల్ అయితే 400 విఐపి ఫీజు అయితే 500 ఫోన్ చేసి ఓపి రాపిస్తే 50 రూపాయల ఎక్కువ ఈయనపై గతం లో కూడా అనేక రకాలు వాదనలు వినిపించాయి అయినా కూడా ఈయన మీద డిఎంహెచ్వో సువాసిని ఎందుకు చర్యలు తీసుకోవటం లేదు %ఐవీ ూ% ప్రకారం పిల్లల డాక్టర్ ఫీజ్ కి వీలు తీసుకునే ఫీజ్ కి రెట్టింపు తేడా ఉంది. ఒక సామాన్యుడు మాకు న్యాయం చేయండి అంటూ డిఎంహెచ్వో సువాసిని కి ఫోన్ చేసిన స్పందించని వైనం.గవర్నమెంట్ ఆఫీసర్స్ ఎందుకు నోరు మెదపటం లేదు%ౌ% అసలు వీళ్ళ వెనక రహస్యం ఏమిటి .ఇలాంటి వాలకి రాయకీయం నాయకులు ఏల సపోర్ట్ చేస్తారు..? ఇతను గురించి వాళ్ళకి పూర్తిగా తెలిస్తే ఒప్పుకోరు ..అందుకే తెలియకుండా చేస్తున్నాడు.మెడికల్ షాప్ లో ఫార్మసిస్ట్ కూడా పని చేయటం లేదు చాలా సార్లు డాక్టర్ కి పేషెంట్స్ కి కూడా గొడవలు జరుగుతూనే ఉన్నాయి ఇలాంటి వాల హాస్పిటల్ మీద చర్యలు తీసుకొని హాస్పిటల్ లైసెన్స్ ని క్యాన్సల్ చేయాలవసింది గా కోరుకుంటున్న..